# అర్ధాంతరంగా అనంత లోకాలకు



2లో..

### తల్లడిల్లిన తల్లిదండ్రులు
### శోకసంద్రంలో సురేష్‌నగర్
### ఇంటికి చేరిన ప్రమీల మృతదేహం

గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త

ఉన్నత చదువులు చదువుకొని బంగారు భవిష్యత్తు కోసం కలలు కన్న ఆ యువతి అనుకోని ప్రమాదంలో అర్ధాంతరంగా అనంతలోకాలకు వెళ్లింది. ఉద్యోగం చేస్తున్నానన్న సంబురంతో వెళ్లి శవంగా




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం18, మార్చి, 2023 16 పేజీలు


## ప్రైవేట్ వెంచర్ కోసం..
# చెరువును చెరబట్టారు



2 లో..

- చౌటకుంట నుంచి అక్రమంగా మట్టి తరలింపు
- రోజంతా యథేచ్ఛగా ట్రాక్టర్లలో రవాణా
- ప్రభుత్వ స్థలంలో తవ్వకాలకు తహసీల్దార్ అనుమతి
- లక్షల్లో చేతులు మారిన వైనం?
- లింగాలఘణపురం మండలం పటేల్‌గూడెంలో ఘటన





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రైవేట్ వ్యక్తుల స్వలాభం కోసం ఏకంగా చెరువునే ఫణంగా పెట్టారు. మెయిన్ రోడ్డుపై ఉన్న వెంచర్ సుందరీకరణ కోసం బంగారం లాంటి చెరువును చెరబట్టేశారు. పాక్కిలి వద్ద వాకిలి లాగా కుంట రూపురేఖలు మార్చేశారు. బండెనక బండి కట్టి ట్రాక్టర్లలో రోజుకు వందలాది ట్రిప్పుల మొరం యథేచ్ఛగా తరలింది.

# ఏజెన్సీ ప్రగతికి బాటలు



2 లో..

- ఈజీఎస్ నిధులతో కూలీలకు ఉపాధి పనులు
- ముఖ్యంగా చెరువుల పూడిక కాల్వల మరమ్మత్తులు
- పలు గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు
- పల్లె నిద్రలో సమస్యల పరిష్కారానికి మార్గాలు
- సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం
- మండల స్పెషల్ అధికారి అలెం అప్పయ్య

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాల అభివృద్ధికి గాను ప్రగతి బాటలు వేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండల స్పెషల్ అధికారి ఆధ్వర్యంలో ఎంపీడీవో, ఎంపీవో తహసిల్దార్‌లు వారం రోజులకు ఒక గ్రామపంచాయతీని సందర్శించి రాత్రి పూట పల్లె నిద్ర చేయాలి. ఈ కార్యక్రమంలో భాగంగా గంగారం, బీరెల్లి గ్రామాలలో రెండు విడుతలుగా పల్లె నిద్రను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ అధికారి అలెం అప్పయ్య మాట్లాడుతూ.. గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఈజీఎస్ ద్వారా నిధులను కేటాయించారని తెలిపారు.

## నిధుల కోసం నిలదీసిన
# సర్పంచ్‌లు

- నచ్చజెప్పే ప్రయత్నం చేసిన ఎమ్మెల్యే
- శాఖలవారీ సమీక్ష లేకుండానే ముగిసిన సభ
- గరంగరంగా గూడూరు మండలసభ

15లో..



గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త

యేడాది కాలంగా తమకు నిధులు రాక నానా ఇబ్బందులు పడుతున్నామని, ప్రజల చేత చివాట్లు తింటున్నామని గూడూరు మండలానికి చెందిన సర్పంచ్‌లు శుక్రవారం జరిగిన మండల సర్వసభ్యసమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పరిస్థితిని ఎవరు పట్టించుకోవడం లేదంటూ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై ధ్వజమెత్తారు.

## నూతన విద్యా విధానంతో రాష్ట్రాలపై
# కేంద్ర ఆధిపత్యం పెరిగింది





2లో..

సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :

నూతన విద్యావిధానంతో రాష్ట్రాలపై కేంద్ర ఆధిపత్యం పెరిగిందని మాజీ పార్లమెంట్ సభ్యులు, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు.

# అర్థాంతరంగా అనంత లోకాలకు

(మొదటి పేజీ తరువాయి..)





ఇంటికి చేరింది. సికింద్రాబాద్‌లో గురువారం రాత్రి జరిగిన స్వప్నలోక్ కాంప్లెక్స్ అగ్ని ప్రమాదంలో ఊపిరాడక అసువులు బాసిన ఆరుగురిలో ఒకరైన జాటోతు ప్రమీల (22) గూడూరు మండలంలోని ఎర్రకుంటతండా గ్రామపంచాయతి శివారు సురేష్‌నగర్‌కు చెందిన యువతి. వారం రోజుల క్రితమే ఇంటి నుండి వెళ్లిన ప్రమీల గురువారం రాత్రి అగ్ని ప్రమాదంలో చిక్కుకుందని అదే రాత్రి సమాచారం అందుకున్న ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలపిస్తూ హుటాహుటిన గ్రామ సర్పంచ్ రాజశేఖర్ సహకారంతో హైదరాబాద్ తరలివెళ్లారు. కాంప్లెక్స్‌లో సంభవించిన అగ్నిప్రమాదం కారణంగా ఊపిరాడక మృతి చెందిన ప్రమీల మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం శుక్రవారం సాయంత్రం తల్లిదం డ్రులకు అప్పగించగా అదే రాత్రి మృతదేహాన్ని సురేష్‌నగర్‌కు తరలించారు. ప్రమీల మృతితో సురేష్‌నగర్ కన్నీరు పెట్టింది. సురేష్‌నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన జాటోతు భద్రు, బుజ్జిలకు ఒకేఒక సంతానంగా ఉన్న ప్రమీల ప్రాథమిక విద్యను దోర్నకల్‌లో, హైస్కూల్ విద్యను ఖమ్మం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నతపాఠశాలలో పూర్తి చేసింది. నర్సంపేట త్రివేణి కాలేజిలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ప్రమీల కోదాడలో డిగ్రీ (బిటెక్) చదువుకుంది. భద్రు తనకున్న కొద్దిపాటి వ్యవసాయభూమి సాగు చేసుకుంటూ చదువుల్లో ముందున్న తన కూతురును కష్టపడి చదివించాడు. డిగ్రీ పూర్తి చేసిన ప్రమీల గత సంవత్సరమే తన మిత్రుల సహకారంతో సికిం ద్రాబాద్‌లోని క్యూ నెట్ సంస్థలో ఉద్యోగం సంపాదించుకుంది. ఇందుకొరకు కంపెనీ డిమాండ్ మేరకు తల్లిదండ్రులు అప్పుచేసి మరీ కొంత మొత్తాన్ని కంపెనీకి కట్టినట్లు బంధువులు తెలిపారు. తమ కూతురు ఉద్యోగం చేస్తూ మంచి హోదాలో ఉండాలని భావించిన తల్లిదం డ్రులు ఆమె ఇష్టాన్ని కాదనకుండా ఉద్యోగానికి పంపించారని తెలిపారు. అంతే సంతోషంతో ఉద్యోగం చేసుకుంటున్న ప్రమీల పది రోజుల క్రితం ఆరోగ్యం బాగాలేకపోవడంతో సురేష్‌గనగర్‌కు చేరుకుంది. నాలుగు రోజుల పాటు ఇంటి వద్దే ఉండి ఆరోగ్యం స్థిమితపడిన తర్వాత కంపెనీ నుండి పిలుపు రావడంతో మళ్లీ తిరిగి వెళ్లి డ్యూటీలో చేరిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రమీల పని చేస్తున్న కార్యాలయం ఉన్న కాంప్లెక్స్‌లో అగ్ని ప్రమాదం సంభవించి ప్రమీల చావుబ్రతుకుల మధ్య ఉన్నట్లు సమాచారం అందగానే గురువారం అర్థరాత్రి ఆమె తల్లిదండ్రులను, బంధువులను వెంట తీసుకొని సురేష్‌నగర్ నుండి హుటాహుటిన తరలివెళ్లినట్లు సర్పంచ్ రాజశేఖర్ తెలిపారు. ఆ తెల్లవారి శుక్రవారం రోజు తండాలోని ప్రమీల బంధువులు కూడా విలపిస్తూ హైదరాబాద్ తరలివెళ్లారు. ప్రమీల మృతదేహానికి శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# నూతన విద్యావిధానంతో రాష్ట్రాలపై కేంద్ర ఆధిపత్యం పెరిగింది

(మొదటి పేజీ తరువాయి..)

కాకతీయ విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో శుక్రవారం వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన "చేంజింగ్ సినారియో ఆఫ్ ఇండియన్ ఫెడరలిజం" అనే అంశంపై జరిగిన సింపోజియంలో బోధనా, బోధనేత సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. రాజానయంగ నాలుగు స్తంబాల్లో ముఖ్యమైన ఫెడరలిజం స్ఫూర్తి దెబ్బతింటుందన్నారు. కేంద్రం రాష్ట్రాల భాగస్వామ్యంతో ఫెడరలిజం మనుగడ సాధ్యం అన్నారు. వివిధ కమిషన్‌లు కేంద్ర, రాష్ట్ర సంబధాలపై స్పష్టమైన సూచనలు చేశాయి. కానీ ప్రస్తుత పరిస్థితులలో అవి అన్ని నీరుగారి పోతున్నాయని వాపోయారు. భారత రాజ్యాంగం గవర్నర్‌ల పాత్రను స్పష్టంగా వివరించింది. కానీ గవర్నర్ వ్యవస్థ విఫలం అవుతుండడం ప్రభుత్వం, గవర్నర్‌ల మధ్య అగాధం పెరగడం అనేక రాష్ట్రాలలో చూస్తున్నామన్నారు. జీఎస్‌టీలతో రాష్ట్రాల హక్కులు హరించబడ్డాయి, రాష్ట్రాలపై కేంద్ర పెత్తనం పెరిగిందని, రాష్ట్రాల కేంద్రం వద్ద బిక్షా చేయవలసిన పరిస్థితి వచ్చిందన్నారు. ఆహారపదార్థాలపై జీఎస్‌టీ సరైంది కాదన్నారు. నూతన జాతీయ విద్యావిధానంతో విద్యావ్యవస్థలో రాష్ట్రాల జోక్యం క్రమంగా తగ్గించబడుతుందన్నారు. ప్రాంతీయ భాషలపై వివక్షాపూరిత వైఖరి కొనసాగుందని, ఇతర బాషలు రుద్దబడుతున్నాయని, జాతీయ బ్యాంకులు దోచబడానడయని, ఇప్పుడు సహకరా బ్యాంకుల వంతు వచ్చిందన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ప్రణాళిక బోర్డు వైస్‌చైర్మన్ బి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతూనే ఉందని, ప్రజలకోసం ఉపయోగపడేది భారత రాజ్యాంగం అని, కేంద్రంలో అధికారంలో న్న పార్టీలు రాష్ట్రాలపై అధికారం చలాయిస్తున్నాయన్నారు. గవర్నర్‌ల వ్యవస్థ ద్వారా కేంద్రం, రాష్ట్రంలో ఎన్‌టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోయడాన్ని గుర్తుచేశారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం కావాలనుకుంటున్నదని, ఈ ఘర్షణ తొలి రోజులనుంచే మొదలైందన్నారు. గవర్నర్‌వద్ద రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లుపెండింగ్‌లో ఉందన్నారు. జీఎస్‌టీతో రాష్ట్రాల హక్కులు కేంద్రానికి ధారదత్తం అయినవన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా చేస్తున్నాయని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేస్ మాట్లాడుతూ కేంద్ర, రాఊష ప్రభుత్వాల మధ్య అధికారం విభజించబడలి అని అన్నారు. రాష్ట్రాలు తమ హక్కుల పరిరక్షణకోసం న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నాయని అన్నారు. భారతదేశం వైవిధ్యత కలిగిందని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, రిజిస్ట్రారన ఆచార్య టి.శ్రీనివాసరావు, వల్లాల పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ వెంచర్ కోసం.. చెరువును చెరబట్టారు

(మొదటి పేజీ తరువాయి..)

అడ్డూ అదుపు లేని ఈ అక్రమ యవ్వారం వెనుక అధికారుల అండదండలు మెండుగా ఉన్నట్లు తహసీల్దార్ ఇచ్చిన అనుమతి పత్రం చూస్తే స్పష్టమవుతోంది. 'మేం కళ్లు మూసుకుంటాం.. మీరు మట్టి కొట్టుకోండి'.. అన్నట్లు అధికారుల వ్యవహార శైలి కనిపిస్తోంది. ఫలితంగా కుంట నిండు సారాన్ని కోల్పోతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల కడుపు నింపుతోంది. లక్షల్లో చేతులు మారడం వల్లే ఈ అక్రమ తరలింపును చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. వెంచర్‌ను చదును చేసేందుకు.. లింగాలఘణపురం మండలంలోని పటేల్‌గూడెం గ్రామ శివారులో ప్రధాన రహదారిపై ఇటీవల కొందరు వ్యక్తులు ఓ వెంచర్ పనులను ప్రారంభించారు. కోట్ల విలువైన భూమి కావడంతో ఆధునాతన హంగులతో దానిని సుందరీకరించేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. వెంచర్‌ను సుందరంగా మార్చాలంటే చదును చేయాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు నిబంధనల ప్రకారం మట్టిని తెచ్చుకోవడం వ్యయప్రయాసాలతో కూడిన అంశం కావడంతో రియల్టర్లు అక్రమ ఎత్తుగడ వేశారు. పటేల్‌గూడెం గ్రామ పరిధిలోని సదరు వెంచర్‌కు కూత వేటు దూరంలో ఉన్న చౌటకుంటపై వారి కన్ను పడింది. ప్రభుత్వ పరిధిలోని కుంట నుంచి మొరం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ పనిని అక్రమ పద్ధతిలో పూర్తి చేసేందుకు అధికారులను దగ్గర చేసుకున్నారు. చౌటకుంట 626 సర్వే నంబర్‌లో 46 ఎకరాల 23 గుంటల పరిధిలో విస్తరించి ఉంది. వెంచర్‌ను మట్టిని తరలించడం కోసం ఏకంగా ఈ కుంటనే తమ సొంత భూమిలో ఉన్నట్లు అక్రమార్కులు అనుమతి పత్రానికి దరఖాస్తు పెట్టుకున్నారు. దరఖాస్తు పెట్టుకున్నప్పుడు పాస్‌బుక్‌తో పాటు ఫీల్డ్ విజిట్ చేసి అనుమతి ఇవ్వాల్సి ఉండగా తహసీల్దార్ అవేమీ పట్టించుకోలేదు. కుంట భూమి ఉన్న సర్వే నంబర్‌ను ప్రైవేట్ స్థలంగా అనుమతి ఇచ్చేశారు. గుడ్డిగా పర్మిషన్ ఇవ్వడం వెనుక లక్షల్లో చేతులు మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### రాత్రింభవళ్లు తవ్వకాలు..

వెంచర్‌ను చదును చేసేందుకు చౌటకుంటలో రాత్రింభవళ్లు తవ్వకాలు జరిపినట్లు తెలుస్తోంది. చెరువు నుంచి ఏకంగా వెంచర్‌కు దారిని ఏర్పాటు చేసి రోజంతా ట్రాక్టర్లలో మొరాన్ని తరలించారు. దాదాపు ఇప్పటివరకు 3 వేల ట్రాక్టర్ల ట్రిప్పులు కొట్టినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ చర్యతో చౌటకుంట పూర్తిగా ధ్వంసమవుతోంది. ప్రొక్లెయిన్లు, జేసీబీలను పెట్టి ట్రాక్టర్లను లోడు చేసి వేల ట్రిప్పులు కొడుకుంటే అడ్డుకోవాల్సిన అధికారులెవరూ స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ప్రధాన రహదారి పక్కనే వెంచర్‌కు నల్లని మట్టితో పాటు మొరం రోజంతా తరలుతోందని ఫిర్యాదులు వెళ్లినప్పటికీ పోలీసు అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు గానీ స్పందించలేదనే ఆరోపణలున్నాయి. చెరువు మట్టిని తోడే క్రమంలో అడ్డుగా ఉన్న తుమ్మచెట్లను సైతం పెకిలించినట్లు కుంట ఆనవాళ్లు చూస్తే స్పష్టమవుతోంది. కేవలం వెంచర్ సుందరీకరణకు కుంటను ధ్వంసం చేయడంతో పాటు ప్రకృతిసిద్ధమైన తుమ్మచెట్లను పెకిలించడంపై ఆయకట్టు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు కల్పదెరువు అయిన చెరువును నాశనం చేస్తున్నారని అన్నదాతలు మండిపడుతున్నారు.

### పట్టుబడ్డా.. ఎందుకు వదిలేసినట్టు?

చౌటకుంట నుంచి ట్రాక్టర్లలో మొరం తరలిస్తున్న క్రమంలో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 100 నంబర్‌కు డయల్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు ద్విచక్రవాహనాలపై సదరు కుంట వద్దకు చేరుకుని మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆ తరువాత ఏమైందో ఏమో తెలియదు కానీ, కొన్ని గంటల వ్యవధిలోనే పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ట్రాక్టర్లు మాయమయ్యాయి. దీనిపై ఎస్సైను వివరణ కోరగా.. తహసీల్దార్ ఇచ్చిన అనుమతి పత్రాన్ని చూపడం వల్లే ట్రాక్టర్లు వదిలేశామని చెప్పారు. అయితే.. ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలకు అనుమతి ఎలా వస్తుందనే విషయంపై పోలీసులు ఆరా తీయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏకంగా చెరువు వద్ద మొరం తీస్తుండగా పట్టుకున్న ట్రాక్టర్లకు అనుమతులు ఉన్నాయనే సాకుతో విడిచిపెట్టడం విడ్డూరంగా కనిపిస్తోంది. మొత్తం మట్టి తరలింపు వ్యవహారంలో ప్రజల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ స్థలంలోని కుంట నుంచి అనుమతులు ఎలా సాధ్యం..? కుంట భూమిలో పాస్‌బుక్కులు ఉన్నట్లు చూపితే అధికారులెలా నమ్ముతారు?.. ఒకవేళ ప్రైవేటు స్థలానికి అనుమతి ఇస్తే.. కళ్ల ముందే కుంట నుంచి వేల ట్రాక్టర్లు మట్టిని తోడుకు పోతుంటే అధికార యంత్రాగం ఏం చేస్తోంది..? వంటి అనేక పశ్నలు సామాన్యుల మెదడును తొలుస్తున్నాయి.

### చర్యలు తీసుకుంటాం

### –అంజయ్య, లింగాలఘణపురం తహసీల్దార్

ప్రైవేట్ స్థలం అని పాస్‌బుక్కులు చూపిస్తే అనుమతి ఇచ్చాం. వెంచర్ నిర్వాహకులు ఎక్కడి నుంచి మట్టి తెస్తున్నారో మాకు తెలియదు. మాకు తెలియకుండా కుంట నుంచి తీసుకెళ్తే మేమేం చేస్తాం. కుంట నుంచి మొరాన్ని తీసుకెళ్తున్నట్లు మా దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం. పట్టుబడిన ట్రాక్టర్లను వదిలేయమని నేను ఎస్సైకు చెప్పలేదు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, మార్చి17, ప్రభాతవార్త:** జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసి కలెక్టర్ కార్యాలయంలో ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమాలను భద్రాచలం, ఏటూరునాగారం ఐటిడిఏ పిఓలు గౌతమ్, అంకిత్‌లతో కలసి అభివృద్ధి పథకాలైన గిరివికాసం, గురుకులాలు, సబ్‌సెంటర్‌లు, గిరిజన భవన్, అంగన్వాడీ భవనాలు, క్రీడాప్రాంగణాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. గిరిజన రైతుల వ్యవసాయ సేద్యం కొరకు వేసిన బోర్లకు సర్వే పూర్తి అయిందని తెలిపారు. ఇప్పటివరకు వేసిన బోర్లకు మోటార్లు బిగించాలని, విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గురుకులాల అద్దె చెల్లింపు, సామాగ్రి కొనుగోలుకు జరిగిన చెల్లింపులను ఆర్‌సిఓను అడిగి తెలుసుకున్నారు. జాతీయ ఆరోగ్యమిషన్ క్రింద నిర్మిస్తున్న సబ్‌సెంటర్‌ల ప్రగతిపై సమీక్షిస్తూ నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, అదనపు గదుల నిర్మాణాల మరమత్తులు వెంటనే చేపట్టాలన్నారు. కొత్తగూడ, సీరోల్ ఈఎం.ఆర్.ఎస్ లలో మంజూరైన క్రీడాప్రాంగణాల పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య, ట్రైబల్ వెల్ఫేర్ డిడి ఎర్రయ్య, ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, వైద్యాధికారి హరీష్‌రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రగతికి బాటలు





(మొదటి పేజీ తరువాయి..)

ఈ పల్లె నిద్రలో భాగంగా దీర్ఘకాలంగా నెలకొన్న చెరువుల పూడిక, కాల్వల మరమ్మత్తు పనులు చేపట్టడం ద్వారా రైతుల పొలాలకు సాగు నీరు అందుతుందన్నారు. అంతేకాకుండా గ్రామాలలో సీసీ రోడ్లు నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. తమ వెంట ఈజీఎస్ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవో ఉండి ప్రతిపాదనలు రూపొందించడం జరుగుతుందని అన్నారు. పల్లె నిద్రలో సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపుతామన్నారు. సర్పంచ్‌ల ఆధ్వర్యంలో పనులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఎంపీడీవో ప్రసాద్, ఎంపీవో శ్రీధర్‌రావు, గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి మధుచందర్, యాలం విక్రం, గౌరబోయిన భిక్షపతి, రాజబాబు, బీరెల్లి సర్పంచ్ గాదె చంద్రం, పంచాయతీ కార్యదర్శి చందర్, కారోబార్ వంగరి పుల్లయ్య, గ్రామపెద్దలు బెడ్జురి వెంకన్న, ఉపసర్పంచ్ వంగరి సందానందం, పలు వార్డుల మెంబర్లు, కూలీలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలి

-ప్రమాదకర ప్రదేశాల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
-మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి
-జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య



ములుగు జిల్లా ప్రభాతవార్త: ములుగు జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో రోడ్డు రవాణా సంస్థ, పోలీస్ శాఖ అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు అందుకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య, ఓయస్డీ అశోక్‌కుమార్‌తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు రోడ్డు ప్రమాదాలు జరిగిన వివరాలను తెలుసుకున్నారు. ప్రసా, గోవిందరావుపేట, జంగాలపల్లి క్రాస్ వద్ద హోల్డింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇసుక లారీ అసోసియేషన్ వారితో మండలాల వారిగా అవగాహన సదస్సు నిర్వహించి వాహనాల నెంబర్ బోర్డు నెంబర్లు కనిపించే విధంగా ఉండేలా రేడియం స్టిక్కర్లు సరిగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలలో స్పీడ్ బ్రేకర్ తప్పనిసరి ఏర్పాటు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాద నివారణ కోసం రోడ్డ రవాణా సంస్థ అధికారులు పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా మంజూరైన ఎదిర, జగన్నాథపురం, వెంకటాపురం, మంగపేట జాతీయ రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. పందికుంట క్రాస్ వద్ద, గట్టమ్మ వద్ద స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ జాతీయ రహదారులు వి.రామారావు, పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, రోడ్డు రవాణా సంస్థ అధికారి బి.శ్రీనివాస్, ఈ ట్రైబల్ వెల్ఫేర్, విద్యాసాగర్ రఘువీర్, జిల్లా వైద్యాధికారి డాక్టరన అప్పయ్య, సంబంధిత శాక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేప నూనె వినియోగంపై అవగాహన పెంచుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి కె.జితేందర్‌రెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త: వరి, ఇతర పంటలపై వేప నూనె వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే.జితేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామంలో పలు వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ.. వరి పంటలో 3వేల పిపిఎం నీమాయిల్, ఒక లీటర్ నీటికి 1.5ఎంఎల్ చొప్పున వినియోగించినట్లయితో మంచి ఫలితం ఉంటుందని అన్నారు. పురుగు మందులతో పాటు కూడా నీమ్ ఆయిల్‌ను వినియోగించు కోవచ్చన్నారు. వేప నూనె వినియోగం ద్వారా డిపిహెచ్ దోమపోటు కూడా కంట్రోల్‌లో ఉంటుందన్నారు. దోమల గుడ్లు దశను పిల్లలు కాకుండా వేప నూనె నిరోధిస్తుంది అన్నారు. అదేవిధంగా మొగి పురుగు నివారణలో కూడా పురుగు మందులతోపాటు ఎకరానికి పావు లీటరు 3వేలు పిపిఎం వేప నూనె వినియోగించడం వల్ల మొగి కూడా కంట్రోల్ అవుతుందని అన్నారు. నెలలో ఒకసారి వేపనూనె వినియోగం తప్పనిసరి అని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు మార్కండేయ తోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు భూపాల్‌రెడ్డి, మహి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న మొక్కలను వెంటనే సరిచేయాలి

-గ్రామపంచాయతీ కార్యదర్శి డేగల శంకర్



గోవిందరావుపేట, ప్రభాతవార్త : గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రహదారుల వెంట పడిపోయిన మొక్కలను వెంటనే సరిచేయాలని గోవిందరావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి డేగల శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో 163వ జాతీయ రహదారి వెంట వర్షానికి పడిపోయిన మొక్కలను సిబ్బందితో సరిచేయించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ .. లేత దశలో ఉన్న ఈ మొక్కలు వర్షానికి పడిన వెంటనే లేపనట్లయితే విరిగిపోయి చనిపోయే పరిస్థితి ఏర్పడవచ్చు అని అన్నారు. అందుకోసం సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేసి పడిన మొక్కలను వెంటనే లేపి సరి చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూసుకునేందుకు సిబ్బందితో నిరంతరం పని చేస్తున్నట్లు తెలిపారు. మొక్కలకు సపోర్ట్ కర్రలు వేసి మళ్ళీ ట్రీ గార్డులను సరిచేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా మొక్కలు పడిపోయినట్లు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ఆ ప్రదేశానికి వెళ్ళి వెంటనే ఆ మొక్కలను సరి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కుటుంబాన్ని పరామర్శించిన ట్రస్ట్ చైర్మన్ నాగరమేష్



ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: మాజీ రాష్ట్ర రోడ్ల రవాణా శాఖ మంత్రి మాజీ సిబిఐ డైరెక్టర్ కాకులమర్రి విజయ రామారావు ఇటీవల మృతి చెందగా శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో 5వరోజు కార్యక్రమానికి శ్రీ రామ కృష్ణసేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్, ట్రస్ట్ సభ్యులు ఏటూరు నాగారంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుమారులు కాకులమర్రి ప్రసాద్‌రావు, లక్ష్మణ్ బాబు, ప్రదీప్‌రావుతో కలిసి విజయరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.బాడిశ నాగరమేష్ వెంట బాడిశ నవీన్, ఆదినారాయణ, మునిగేల మహేష్, కొమరం నితిన్, బోద ప్రవీణ్, జానపట్ల జయరాజు, కర్రీ వెంకటేష్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మన ఊరు-మన బడి పనులు గడువులోగా పూర్తి చేయాలి

-మార్చి 31 లోపు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
-నాణ్యతలో రాజీ పడవద్దన్న జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య



ములుగు జిల్లా ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా ఎంపిక చేయబడిన పాఠశాలలో అభివృద్ధి పనులు మార్చి 31లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.కృష్ణఆదిత్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మన ఊరు-మన బడి అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 31లోపు మన ఊరు-మన బడి కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. మంగపేట, గోవిందరావుపేట, ఏటూరునాగారం, వెంకటాపురం, ములుగు మండలలో ఎంపిక కాబడిన పాఠశాలల ప్రహరీ గోడలు పెయింటింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పూర్తి చేయబడిన పాఠశాల ప్రారంభోత్స వాలకు ఒక వారంలోగా మంత్రి పర్యటన ఉంటుందన్నారు. మంత్రిచే ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి జి.పానిని, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, ఐటీడీఏ ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో యువతీ, యువకులకు ఉచిత శిక్షణ తరగతులు

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: బి39 సిఆర్‌పిఎఫ్ ఆధ్వర్యంలో ఆర్‌ఐటిఐ ఏటూరునాగారంలో ఉచితంగా యువతి యువకులకు ఎసి, కూలర్, ఎలక్ట్రీ కోర్స్ నేర్పించబడును. ఈనెల 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 1 గంట వరకు నేర్పబడును. ఈ సదావకావాన్ని యువతి, యువకులు వినియోగించుకోవాలని కోరారు.

## అకాల వర్షాలతో మిర్చి రైతుల గుండెల్లో గుబులు



కన్నాయిగూడెం ప్రభాతవార్త: మండలంలోని మిర్చి రైతులు అకాల వర్షాలతో సతమతమవుతున్నారు. మిర్చి రైతుల అరుకాలం కష్టపడి పండించిన పంట చేతికి అందిన సమయానికి అకాల వర్షాలు పడటంతో రైతులు లక్షల్లో నష్టపోతున్నారు. ఇదీ అదునుగా మిర్చి వ్యాపారులు మిర్చిరేట్లు తగ్గించి కోనే ప్రమాదం ఉందని మండల రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

# కాటారం వార్త

## టిబి నివారణ చికిత్సకు ఆరు నెలల మందులు వాడాలి

**-డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య**

మహాముత్తారం, మార్చి 17, ప్రభాతవార్త



టిబి నివారణ చికిత్సకు కనీసం ఆరు నెలల మందులు వాడాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కొమురయ్య తెలిపారు. మండలకేంద్రంలోని యంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం టిబి కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ శారద, ఎంపిపి సుబద్ర, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు, వైద్యులు సందీప్, అధికారులు, ప్రజాప్రతినిధులు, సిహెచ్ఓ విద్యాఆసగర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన సిఎన్నార్

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త



కాటారం మండలంలోని గంగారం గ్రామానికి చెందిన తెప్పల మధునక్క గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని ప్రయివేటు ఆసుపత్రిలో శస్త్ర చికిత్స జరుగగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ప్యాక్స్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈసందర్భంగా వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## పిహెచ్‌సీలో టిబి వ్యాధిపై అవగాహన

కాటారం, మార్చి 17, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. టిబి యొక్క లక్షణాలు, వ్యాప్తి చెందే విధానం, పరీక్షలు మరియు టిబి రోగి పాటించాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమంలో క్లుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ మౌనిక, ఏపిఓ ఎన్.వెంకన్న, ఐకేపి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# పత్రికలను బహిష్కరించడం హేయమైన చర్య..

**-సామాజిక ఉద్యమకారులు ఓదెల రాజబాపు**

మల్హర్‌రావు, మార్చి 17, ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియాను బిహిష్కరించడం హేయమైన చర్య అని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు జర్నలిస్టులకు ఉంటుందని, ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా భయపడి వాటిని బహిష్కరించడం అప్రజాస్వామ్యమని సామాజిక కార్యకర్త ఓదెల రాజబాబు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి కేటిఆర్ ఓమీడియా సమావేశంలో మాట్లాడుతూ వి6, వెలుగు ఛానెల్‌ను ఎప్పుడు బహిష్కరించాలో మాకు తెలుసని బెదిరింపులకు దిగడం అందరికీ తెలిసందే అని దానిని కొనసాగింపుగా ప్రభుత్వ పార్టీ కార్యక్రమాలకు ఆ మీడియాను బహిష్కరించడం ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలి పేటని అన్నారు. బిబిసి ఛానెల్‌ను బిజేపి ప్రభుత్వం గొంతు నొక్కుతుందని చెప్పిన మంత్రి కేటిఆర్ ఇప్పుడు ఈవ్యవహారాన్ని ఎలా సమర్థించుకుంటారో చెప్పాలని ప్రశ్నించారు. లిక్కర్ స్కాం జరుగకుండానే కవితకు ఈడి నోటీసులు ఇచ్చారా అని వి6 జర్నలిస్ట్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేక ఇలాంటి పనులకు పూనుకోవడం నీచమైన చర్య అని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే హక్కు జర్నలిస్టులకు ఉంటుందని, అలాంటి ప్రశ్నలకు భయపడి నిషేధం విధించడం దారుణమన్నారు. ఇప్పటికే



జర్నలిస్టులపై అనేక దాడులు చేస్తూ కుట్ర కేసులు బనాయించి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి కక్ష సాధింపు చర్యలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ సైతం మీడియా సమావేశాల్లో అనేకమార్లు జర్నలిస్టులను హేళన చేస్తూ మాట్లాడాఆని ఇంటి వాటిపై జర్నలిస్టు సంఘాలు సైతం ఐక్యంగా ఉండి బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలను బహిష్కరించ వలసిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన విషయాలను గుర్తెరిగి జర్నలిస్టులు ఐక్యంగా ఉండి బుద్ధి చెప్పాలని అన్నారు.

# ఎల్లమ్మ తల్లి ఆశీష్షులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

టేకుమట్ల, మార్చి 17, ప్రభాతవార్త

మావూరాల ఎల్లమ్మ తల్లి ఆశీష్షులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయూరారోగ్యాలతో బాగుండాలని వేడుకుంటున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. శుక్రవారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేటలో ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు ఆలయాభివృద్ది కమిటీ సభ్యులు ఎల్లమ్మ తల్లి జాతర నిర్వహిస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవరెడ్డిపేట గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సర్పంచ్ చదువు మధుర-మహేందర్ రెడ్డి కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.



ఈకార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షుడు గునిగంటి మహేందర్ గౌడ్, ఎంపిటీసీలు బిక్కినేని అనిత-సంపత్ రావు, ఆది సునీత-రఘు, సర్పంచ్‌లు నల్లబెల్లి రమ-రవీందర్, ఉద్దమారి మహేష్ యాదవ్, పందుగ శ్రీనివాస్, నేరేళ్ల శ్రీనివాస్, చింతలపల్లి విజయస్వామి రావు, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వంగ ప్రభాకర్, కమిటీ సభ్యులు పసరగొండ లక్ష్మణ్, కొండ్ర రమేష్, గ్రామ ప్రజలు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేస్తే దాడులకు యత్నం

**-గుంటూరుపల్లి ఉపసర్పంచ్ పాలెపు రాంబాబు**

**-మండలకేంద్రంలో దీక్ష..**

చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త



మండలంలోని గుంటూరుపల్లి సర్పంచ్, తన భర్త గ్రామంలో పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఉపసర్పంచ్ పాలెపు రాంబాబు ఆరోపించాడు. అక్రమాలపై అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, జీర్ణించుకోలేని సర్పంచ్ భర్త తన అనుచరులతో దాడులకు ఎక్కించడానికి వ్యూహం పన్నాడని, తనకు రక్షణ కల్పించాలని కోరాడు. ఈమేరకు శుక్రవారం ప్రెస్ కార్యాయలంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈజీఎస్ పథకాన్ని అబాసుపాలు చేస్తూ పలు అవినీతి అక్రమాలకు సర్పంచ్ భర్త పాల్పడినట్లు ఆరోపించాడు. హైదరాబాద్, వరంగల్ లాంటి పట్టణాల్లో ఉన్న వ్యక్తుల పేర్లను కూలీ పనుల్లో మస్టర్ వేయించి అక్రమంగా సోమ్ము చేసుకుంటున్నారని ఆరోపించాడు. ఊటీగతేత పనుల్లోనూ అక్రమాలకు పాల్పడినట్లు చెప్పారు. ఎస్సారెస్పీ డిబిఎం38 కెనాల్ కాల్వ కింద భూమి కోల్పోయినప్పటికీ పట్టాలను సృష్టించి పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. ఈవిషయాలను జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో జీర్ణించుకోలేని సర్పంచ్ భర్త గ్రామసభ సాకుతో తనను కార్యాలయానికి పిలిపించి దాడులకు వ్యూహారచన పన్నినట్లు వివరించాడు. తాను గ్రామ సభకు వెళ్లకపోవడంతో తన అనుచరులను దుర్భాషలాడుతూ దాడులకు యత్నించినట్లు తెలిపారు. సర్పంచ్ భర్త అవినీతి అక్రమాలపై విచారణ జరిపేంతవరకు తాను ఊరికి వెళ్లకుండా దీక్ష చేపడుతున్నట్లు భీష్మించుకు కూర్చున్నారు. ఆయన వెంట గ్రామస్తులు ప్రభాకర్, రామకృష్ణ ఉన్నారు.

## చిట్యాల సిఐగా వేణు చందర్

చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త

చిట్యాల సిఐగా దాసరవు వేణు చందర్ శుక్రవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన సిఐ పులి వెంకట్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీ చేశారు. కొత్తగూడెం డిసిఆర్బిలో పని చేస్తున్న వేణు చందర్‌ను చిట్యాల సిఐగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఆయన సిఐగా బాధ్యతలు చేపట్టారు.



## 20వరకు ఎంట్రెన్స్ పరీక్ష దరఖాస్తుకు చివరి గడువు

చిట్యాల, మార్చి 17, ప్రభాతవార్త

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం నిర్దేశించిన గడువు ఈనెల 20న ముగుస్తుందని ప్రిన్సిపల్ భిక్షపతి తెలిపారు. నాలుగవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరంలో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 23న ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 20వరకు రూ.100చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గోల్కొండ భిక్షపతి తెలిపారు.

# అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

**- హనుమకొండలో**

**విజయోత్సవ సంబురాలు**



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: అవినీతి, అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపికి అండగా నిలిచిన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపిన బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ. ఉమ్మడి మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి శ్రీఏవిఎస్ రెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా జిల్లా బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కల్వకుంట్ల కంపెనీకి కాలం చెల్లిందని ఈ ఫలితంతో స్పష్టం అవుతుందన్నారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులను, ప్రజలను వేధిస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి ఈ ఫలితం చెంపపెట్టు లాంటిదని, తెలంగాణ సమాజంలో బిజెపి మీద ప్రజలలో పెరుగుతున్న విశ్వాసానికి ఈ విజయం ప్రతిభింబిస్తుందని ఇదే విధంగా రాభోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అఖండ విజయం సాధిస్తుందన్నారు. ఈ సంబరాల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శులు దేశిని సదానందంగౌడ్, ఆర్‌పి జయంత్‌లాల్, కొండి జితేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాశికంటి రాజేంద్రప్రసాద్, గురిజాల శ్రీరాంరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పుల్యాల రవీందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు కేతిరెడ్డి విజయలక్ష్మి, యువమోర్చ అధ్యక్షులు తీగల భరత్‌రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లా జైపాల్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గంట దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం

**-డిపో మేనేజర్ శ్రీనివాస్ రావు**

రాయపర్తి, మార్చి 17, ప్రభాతవార్త



ఆర్టీసీ బస్‌లో ప్రయాణం సరక్షితంగా, సుఖవంతంగా ఉంటుందని వరంగల్ వన్ డిపో మేనేజర్ పి శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కొండూరు గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ అనే కార్యక్రమం స్థానిక సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ వరంగల్ వన్ డిపో మేనేజర్ పి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను వినియోగించుకొని తమ గమ్య స్థానాలకు చేరుకోవాలని ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని ఆయన అన్నారు. వికలాంగులకు 50 శాతం ఛార్జి రాయితీతో ఆర్టీసీ బస్సులో ప్రయాణించవచ్చని, స్కూలు పిల్లలకు ఫ్రీ బస్సులతో పాటు కాలేజీ విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాస్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని అన్నారు. పెళ్లిళ్లకు శుభకార్యములకు ఎలాంటి అడ్వాన్స్ బస్సులను అద్దెకు ఇస్తున్నామని అన్నారు. అలాగే తిరుమల దైవదర్శనానికి ఆర్టీసీ బస్సు టికెట్లను బుక్ చేసుకుంటే దర్శన టికెట్లు పొందవచ్చని సీతారాముల కళ్యాణానికి 116 రూపాయలు చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు మీ ఇంటి వద్దకే తెచ్చి ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే,జడ్పిటిసి

పర్వతగిరి, మార్చి 17, ప్రభాతవార్త

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, పర్వతగిరి జెడ్పిటిసి సింగులాల్, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ రెడ్డి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమార్ గౌడ్, జిల్లా నాయకులు సోమేశ్వరరావు, తదితరులు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.



## చెట్టును ఢీకొన్న ఆటో ఒక్కరు మృతి

రాయపర్తి, మార్చి 17, ప్రభాతవార్త



చెట్టును ఆటో దికొని ఒక్కరు మృతి చెందిన సంఘటన మండలంలోని పెర్కవెడు గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పేరికెడ్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గారే సాయిలు అదే గ్రామానికి చెందిన చిప్ప కృష్ణ (42)ను గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అందాజ రాత్రి 9 గంటలకు వచ్చి శుక్రవారానికి పని మాట్లాడుకుందాం అని తీసుకొని ఆటోలో వెళ్లుతున్న క్రమంలో ఆటో అదుపుతప్పి చెట్టుకు దికొట్టడంతో ఆటోలో ఉన్న కృష్ణ అక్కడికక్కడే మరణించాడు. మృతిడి తల్లి కనుకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బండారి రాజు తెలిపారు.



## కాంట్రాక్టు అధ్యాపకులకు వేతనాలు పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 17 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని 11విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకుల వేతనాలు పెంచాలని చెప్పి శుక్రవారం కేయూకు విచ్చేసిన బి.వినోద్‌కుమార్ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, కేయూ వైస్‌ఛాన్సలర్ ప్రొ.టి.రమేష్‌కు వినతిపత్రం అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు ఉద్యోగస్తులు అందరికి 30శాతం వేతనాలు పెరిగాయి కానీ యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులకు ఇంకా వేతనాలు పెంచలేదని, ఈసందర్భంగా అభ్యర్థించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ కన్వీనర్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్, డాక్టర్ గడ్డం కృష్ణ, రాధిక, మధు, శ్రీలత, వెంకటేశ్వర్లు, సుచరితపాల్, చీకటి శ్రీనివాస్, మధుకర్ పాల్గొన్నారు.




## జిల్లా గ్రంథాలయ చైర్మన్ మృతి పట్ల ఎమ్మెల్యేలు సంతాపం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ



జిల్లా గ్రంథాలయ చైర్మన్ మృతి పట్ల ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేష్ సంతాపం తెలిపారు. వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొచ్చు వినయ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటనే హాస్పిటల్‌కి వెళ్లి వినయ్ పార్థీవ దేహాన్ని సందర్శించి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం జరగాల్సిన కార్యక్రమాలపై ఎమ్మెల్యే స్థానిక పరకాల నాయకులతో ఫోన్లో మాట్లాడారు. అలాగే బొచ్చు వినయ్ మృతి పట్ల వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సంతాపం తెలిపారు.

## రాజకీయాల్లోకి రావాలనుకునే ప్రతి యువకుడిపై దాడి: తోట పవన్

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: మొన్నటి దాడి నా ఒక్కడిపై జరిగినది కాదు రాజకీయాల్లోకి రావాలనుకునే ప్రతి యువకుడిపై జరిగిన దాడి అని తోట పవన్ పేర్కొన్నారు. నా మీద దాడి విషయంపై స్పందించి మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మిత్రులు శ్రేయేభిలాషులకు రుణపడి ఉంటానన్నారు. ఫిబ్రవరి 20న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ ప్రేరణతో వారి అనుచరులతో నా మీద అత్యంత దారుణంగా దాడి చేశారన్నారు. నన్ను చంపాలని పతకం ప్రకారం స్కెచ్ గీసారు. మీ అత్యంత దుర్మార్గమైన హత్యాకాండ చర్యను చూసి యావత్ నగరం ఆశ్చర్యపోయిందన్నారు. చదువుకున్న యువకులు రాజకీయాల్లోకి వస్తే సమాజానికి మేలు జరుగుతుందన్న సిద్ధాంతాన్నినమ్మి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నానన్నారు. సిటిజన్ జర్నలిస్టు లాగా సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజా సమస్యలపై స్పందించి వాటిని తీర్చాల్సిన ప్రశ్నించే నాపై పగ పట్టి అంతం చేయాలని చూశాడు. యువకులు రాజకీయాల్లోకి రావాలని ప్రేరణ ఇవ్వాల్సిన నాయకులే ఇలాంటి దాడులకు ప్రేరేపించడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అంకూస్, ఇప్ప శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా ప్రారంభమైన బద్దిపోచమ్మ జాతర

### మహిళలు భోనాలతో మొక్కుల సమర్పణ

### అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే వేములవాడ పుణ్యక్షేత్రంలో ఉన్నటువంటి బద్దిపోచమ్మ దేవాలయం మరో రెండోది వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లి శివారు పోచంపల్లిలోని బద్దిపోచమ్మ జాతర గత 120 సంవత్సరాల నుండి ప్రతి రెండేళ్ల కోసారి జరుగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం బద్దిపోచమ్మ తల్లి జాతర అట్టహాసంగా ప్రారంభమై మహిళల భోనాలతో మొక్కుల సమర్పణ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగింది. బోల్లవారి ఇంటి ఆడపడుచు జాతర పూజారి కూన రమ స్వామిలు ఈ జాతరను నిర్వహిస్తుండగా చుట్టు పక్క గ్రామాల ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి సైతం భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ మొక్కులను సమర్పించుకునే ఆనవాయితి ప్రతి రెండేళ్ల కోసారి కొనసాగుతుంది. జాతరలో ప్రభబండ్లు, మేక పోతుల బండ్లు భక్తులను ఆకర్షిస్తూ ఉంటాయి. జాతరలోని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు అందుబాటులో ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పెద్ది....

రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద బద్దిపోచమ్మ తల్లి జాతర నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లి శివారు పోచంపల్లి గ్రామంలో శుక్రవారం ప్రారంభం కాగా ఆ అమ్మవారిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దర్శించుకోవడంతో పాటు మొక్కులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్దిపోచమ్మ దీవెనలు అందరిపై ఉండాలని పాడిపంట సమృద్ధిగా పండి ప్రజలు సు:ఖ సంతోషాలతో ఉండాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.



అనంతరం జాతర పూజారుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరకు చేరుకున్న పెద్ది స్థానిక మహిళలు భోనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోకి ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, స్థానిక సర్పంచ్ తిప్పని సృజన లింగమూర్తి, ఎంపిటిసి బోల్ల శ్రీలత, మాజీ ఎంపిపిలు బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపిలు పాలెపు రాజేశ్వర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, టిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకుదెరువు కోసం పోయి బలయ్యారు

### తల్లడిల్లుతున్న మృతుల తల్లిదండ్రులు







నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుటుంబాల్లో పుట్టి పెరిగి కష్టపడి చదువుకొని ఉద్యోగం కోసం హైదరాబాద్‌కు వెళ్లి చిన్నారులు ముగ్గరు ప్రైవేటు ఉద్యోగులు స్వప్నలోక కాంప్లెక్స్‌లో అగ్నికి ఆహుతి కావడంతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు దిగ్భ్రాంతి చెందుతున్నారు. గురువారం సికింద్రాబాద్‌లో స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతిచెందిన వారిలో నర్సంపేట నియోజకవర్గానికి చెందిన వారు ముగ్గురు ఉన్నారు. వీరిలో నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శివ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి చదువుకొని ప్రైవేటు ఉద్యోగం చేయడం కోసం హైదరాబాద్‌కు వెళ్లి మరణించడంతో వారి తల్లిదండ్రులు బంధువులు దు:ఖసాగరంలో మునిగారు. అదేవిధంగా దుగ్గొండి మండలం మల్లెంపల్లి గ్రామానికి చెందిన వంగ వెన్నెల మృతిచెందడంతో నిరుపేద కుటుంబానికి చెందిన వారి తల్లిదండ్రుల ఆవేదన చెప్పలేనివిధంగా ఉంది. ఖానాపురం మండలం టేకులతండాకు చెందిన పి.శ్రావణి కుటుంబ సభ్యులతో సహా బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. శ్రావణి తండ్రి తాపి మేస్త్రీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. శ్రావణి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ కుటుంబానికి అండగా ఉండేది. అగ్నిప్రమాదం మృత్యు రూపంలో రావడంతో మూడు కుటుంబాలకు చెందిన సభ్యులు బంధువులు దు:ఖ సాగరంలో మునిగారు.

## స్వయం పరిపాలన మరువలేని ఒక కళ



నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త

బాల్యంలో పాఠశాలల్లోని విద్యార్థులే ఒక్క రోజు ఉపాధ్యాయులుగా బోధించే కార్యక్రమం బాల్యంలోని మరువలేని ఒక కళ అని నల్లబెల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.రాజేశ్వరి, రుద్రగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.విజేత పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు రుద్రగూడెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఇందులో ప్రధానోపాధ్యాయులుగా బి. సిరి, బోధ అంజలి,మండల విద్యాధికారిగా సిహెచ్ భాగ్యశ్రీ, ఎరుకల శ్రావణ్‌కుమార్ పీఈటీలుగా శివగణేష్, అరవిందలు నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ స్వయం పరిపాలన దినోత్సవంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడంతో పాటు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాల్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్యదశ నుండే ఏకాగ్రతతో విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్య సాధనకు దగ్గరగా వెళ్లే విధంగా ముందుకు సాగాలని వారు సూచించారు. బాల్యంలో తాము సైతం స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న బాల్యంలోని గుర్తులు నేడు గుర్తుకు వచ్చాయని అందుకే బాల్యంలోని సంఘటనలు బలే అద్భుతంగా ఉంటాని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది ఎస్ఎంసీ చైర్మన్ నల్ల రమేష్‌గౌడ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వప్నలోక అగ్నిబాధితులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే పెద్ది

### ఒక్కో కుటుంబానికి రూపాయలు 50వేల ఆర్థిక సహాయం



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

మార్చి 16 రాత్రి సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నర్సంపేట నియోజకవర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందారు. మృతుల్లో దుగ్గొండి మండలం మల్లెంపల్లి గ్రామానికి చెందిన వంగ వెన్నెల, ఖానాపూర్ మండలానికి చెందిన బానోతు శ్రావణి, నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శివలు ఉన్నారు. జరిగిన సంఘటనపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్, గౌరవ మున్సిపల్ శాఖమంత్రి, కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడి మృతులకు పోస్టుమార్టం జరిపించాలని కోరారు. పోస్టుమార్టం అనంతరం మృతుల భౌతికఖాయాలను స్వగ్రామాలకు చేర్చడానికి అన్ని రకాల సహాయక చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన మృతుల పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ధైర్యం చెప్పి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆర్థిక సహాయం క్రింద వ్యక్తిగతంగా 50వేల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పెద్ది అందించారు.




## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత



చెన్నారావుపేట, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని హర్యానాయక్‌తండాకు చెందిన బాధిత కుటుంబానికి భరోసాగా గతంలో రెండు లక్షల రూపాయల ఎల్ఓసీ ఇప్పుడు 54వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును భర్తను, కుమారుడిని కోల్పోయిన బాదితురాలికి అందజేసి అండగా నిలిచింది. గ్రామానికి చెందిన బాదావత్ రాజు– చీనమ్మ దంపతులకు బాలకృష్ణ అనే కుమారుడు ఉన్నారు. కొద్ది సంవత్సరాల క్రితం భర్త రాజు అనారోగ్యంతో మృతిచెందాడు. కుమారుడు బాగా చదివించిన చీనమ్మకు కొడుగు ఉద్యోగం చేస్తాడనే దశలో పిడుగులాంటి వార్త తెలిసింది. బాలకృష్ణకు బ్లడ్ క్యాన్సర్ ఉందని తెలియడంతో వ్యాధి చికిత్స కోసం లక్ష రూపాయలు ఖర్చుపెట్టింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఈబాదితురాలు కుమారుడు ఆరోగ్యపరిస్థితి గురించి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జి కంది కృష్ణచైతన్య దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన ఈ విషయాన్ని పేద ప్రజల నాయకుడు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి సమస్య తీవ్రతను విన్నవించడంతో స్పందించిన ఎమ్మెల్యే రెండు లక్షల రూపాయల ఎల్ఓసి ప్రభుత్వం నుండి ఇప్పించడంతో బాదితుడు బాలకృష్ణ నిమ్స్‌లో చికిత్స పొందాడు. ఆ తర్వాత కొన్ని రోజులు బాగానే ఉన్నా బాలకృష్ణ ఆ తర్వాత మరణించాడు. ఇట్టి సంఘటనపై ఎమ్మెల్యే స్పందించి బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్య కిషన్, తండా పెద్ద మనిషి బాదావత్ రాలా వీరు,గ్రామ అధ్యక్షుడు ధోని రాచంద్రు, రైతు బందు సమితి గ్రామ కన్వీనర్ బాదావత్ కృష్ణ, వార్డు సభ్యురాలు గుర్రాల వసంత, పార్టీ నాయకుడు లద్దు వీరు, భద్రు, దేవ్‌సింగ్, అనిల్, తండావాసులు బాలు, వెంకటేష్, రాజు, గోన్య తదితరులు పాల్గొన్నారు.

## కార్మకుల కుటుంబాలకు అండగా ఉంటా..

### నర్సంపేట పట్టణంలో కార్మిక భవనం నిర్మిస్తా

### వ్యవసాయ మార్కెట్లో కార్మికులకు దుస్తుల పంపిణి చేసిన ఎమ్మెల్యే



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న ప్రతి కార్మిక కుటుంబానికి అండగా వారి ఆరోగ్య సంక్షేమ కార్యక్రమాలలో కుటుంబ సభ్యునిగా పాల్గొంటానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆరు గోదాములను నిర్మించడం జరిగిందన్నారు. లక్ష మెట్రిక్ టన్నుల సామార్థ్యం కలిగి గోదాముల్లో అనేక మంది కార్మికులకు ఉపాధి లభిస్తుందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సంక్షేమం కోసం మొదటి సారిగా నేనే మాట్లాడి నర్సంపేట నియోజకవర్గానికి కార్మిక భవన మంజూరు చేయడం జరిగింది త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు, టీఆర్ఎస్‌కేవి డివిజన్ అధ్యక్షులు, నాయకులు, సభ్యులు, పార్టీ ప్రముఖులు, అన్ని కార్మిక సంఘాల నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపల్లి లో వంద శాతం ఇంటి పన్ను వసూళ్లు

**రూ. 8,43,518 వసూల్ చేసి రికార్డు**
**సర్పంచ్, పంచాయతీ కార్యదర్శుల నిబద్ధత**
**నేషనల్ పంచాయతీ రాష్ట్ర అవార్డు దక్కించుకున్న వైనం**



ములుగు, మార్చి 17, ప్రభాతవార్త : ములుగు జిల్లా ములుగు మండలం లోని మల్లంపల్లి గ్రామం లో ఇంటి పన్నులు వంద శాతం వసూళ్లు చేశారు. గ్రామ సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయత కార్యదర్శి ఎంతో నిబద్ధతతో వసూళ్లు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారు. గ్రామ పంచాయతీ పన్నుల డిమాండ్ రూ. 8,43,518 లు ఉండగా ఆ మొత్తాన్ని వంద శాతం వసూల్ చేసి అధికారుల అభినందనలు పొందారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటూ వారికి సౌకర్యాలు కల్పిస్తూ సర్పంచ్, కార్యదర్శితో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలతో మమేకమవుతూ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ అటు ప్రజలు, ఇటు జిల్లా స్థాయి అధికారుల మన్ననలు పొందుతున్నారు. ఇంటి పన్ను వసూళ్లపై గ్రామస్తులకు మైకులో ప్రచారం నిర్వహిస్తూ వారిని చైతన్యం చేస్తూ వంద శాతం వసూల్ చేశారు. ఈ వసూళ్లు గ్రామ ప్రజల సహకారం, గ్రామ పంచాయతీ పాలక మండలి సహకారంతో చేసినట్లు పంచాయతీ కార్యదర్శి రాజు తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం మేరకు డిపిఓ వెంకయ్య, డిఎల్‌పిఓ దేవరాజ్, ఎంపిఓ ల సహకారంతో గ్రామాభివృద్ధి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లాలో నేషనల్ పంచాయతీ అవార్డులో ఒక మల్లంపల్లి ఎంపికై వెళ్లడం జరిగిందని, ఉపాధిహామీ పథకంలో ప్రతి రోజు 150 మంది కూలీలతో పనిచేయించడం జరుగుతుందని, ప్రతి రోజు తడిచెత్త ద్వారా సేంద్రియ ఎరువును తయారు చేయడం జరిగిందని, పొడిచెత్త లో సీసాలు, అట్టలు, ప్లాస్టిక్ అమ్మడం ద్వారా నెలకు సుమారు రూ. 3 వేలు రావడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామంలో బృహత్ పల్లె ప్రకృతి వనంలో సుమారు 15 వేల మొక్కలు పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో 4 క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశామని, నర్సరీలో 6 వేల విత్తనాలు పెట్టివ్వడం జరిగిందని కార్యదర్శి పోలు ప్రభాతవార్త కు వివరించారు.

## దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

**డిడబ్ల్యుఓ ఈ. ప్రేమలత**



ములుగు, మార్చి 17, ప్రభాతవార్త : దుర్గం మల్లయ్య స్మారక వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని జిల్లా ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. ప్రేమలత అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన రిటైర్డు పీజీ హెచ్.ఎం, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య తన తండ్రి స్మారకార్థం సొసైటీ స్థాపించారు. అదే క్రమంలో ఆ బ్యానర్ పై పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఇంగ్లీషు గ్రామర్ పుస్తకం రాసి, ముద్రణ చేసి వేలాది పుస్తకాలు విద్యార్థులకు, అధికారులకు అందజేస్తున్నారు. అందులో భాగంగానే ములుగు మహిళా సంక్షేమ అధికారి ఈ. ప్రేమలతకు తాను రాసిన ఇంగ్లీషు గ్రామర్ పుస్తకం, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్‌ను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ సమాజ హితం కోసం పాటుపడుతున్న సూరయ్య సార్ సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు పీజీ హెచ్.ఎం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులు భయాన్ని వీడాలి



వెంకటాపూర్, మార్చి 17, ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సన్నద్ధం కావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. సాత్విక అన్నారు. జడ్పీహెచ్ఎస్ వెంకటాపూర్ లో పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సమయాన్ని వృథా చేయరాదని, ఉదయాన్నే చదవాలని, టీవీలకు, మొబైల్‌లకు దూరంగా ఉండాలని, ఉపాధ్యాయులు నిర్దేశించిన పాఠ్యాంశాలను ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తూ, ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పరిశుభ్రంగా ఉంటూ, సమయానికి సరిపైన ఆహారం, నిద్ర వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో పరీక్షలకు సన్నద్ధం కావాలని ఆమె సూచించారు. ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు మాట్లాడుతూ వైద్యులు

## దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయం

**డిడబ్ల్యుఓ ఈ. ప్రేమలత**

ములుగు, మార్చి 17, ప్రభాతవార్త :



దుర్గం మల్లయ్య స్మారక వెల్ఫేర్ సొసైటీ సేవలు అభినందనీయమని జిల్లా ఉమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. ప్రేమలత అన్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన రిటైర్డు పీజీ హెచ్.ఎం, సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు దుర్గం సూరయ్య తన తండ్రి స్మారకార్థం సొసైటీ స్థాపించారు. అదే క్రమంలో ఆ బ్యానర్ పై పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు ఇంగ్లీషు గ్రామర్ పుస్తకం రాసి, ముద్రణ చేసి వేలాది పుస్తకాలు విద్యార్థులకు, అధికారులకు అందజేస్తున్నారు. అందులో భాగంగానే ములుగు మహిళా సంక్షేమ అధికారి ఈ. ప్రేమలతకు తాను రాసిన ఇంగ్లీషు గ్రామర్ పుస్తకం, దుర్గం మల్లయ్య వెల్ఫేర్ సొసైటీ క్యాలెండర్‌ను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమలత మాట్లాడుతూ సమాజ హితం కోసం పాటుపడుతున్న సూరయ్య సార్ సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డు పీజీ హెచ్.ఎం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త: ఆకులవారి ఘనపురం గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలను గురువారం ఏటీడీఓ దేశీరామ్ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చే నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు సంబంధించిన కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని, భోజనశాలకు వెళ్లి వంటలు తనిఖీ చేశారు. అన్ని రకాల నిత్యావసర సరుకులు సరఫరా చేస్తున్నారా అని హెచ్‌డబ్ల్యూఓ శ్రీలతను అడిగారు. ఇంకా 10వ తరగతి ఎగ్జామ్స్‌లో ఈసారి 100 శాతం పాస్ అయ్యేలా బోధన చేయాలని సూచించారు. టీచర్స్, స్టూడెంట్స్ రిజిస్టర్లు చెక్ చేసి అందరు సమయపాలన పాటించాలన్నారు. కంప్యూటర్ క్లాసులు ఏ విధంగా చెబుతున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. హెచ్ఎం రేవతి, హెచ్‌డబ్ల్యూఓ శ్రీలత ఉన్నారు.

# ములుగు వార్త

## 20న రామప్ప హుండీ లెక్కింపు



వెంకటాపూర్, మార్చి 17, ప్రభాతవార్త : యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం హుండీ లెక్కింపు ఈ నెల 20న చేయనున్నట్లు దేవాలయం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఈఓ ఆధ్వర్యం, ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో లెక్కింపు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.త

## రామప్ప చెరువులో అరుదైన చేప



ములుగు, మార్చి 17, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సులో 12 కిలోల అరుదైన చేప దొరికింది. కేశవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయం చేసుకుంటున్న రైతుల పొలాల్లో ఈ చేప దొరికింది. ఇలాంటి చేప సముద్రాల్లో ఉంటుందని, మొదటిసారి రామప్ప సరస్సులో కనిపించిందని చేప బరువు 12 కిలోలు ఉన్నట్లు రైతులు తెలిపారు.

## పంటచేల్ల చుట్టు బైండింగ్ వైరు వేయవద్దు

దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ పంటల చుట్టు బైండింగ్ వైరు వేస్తే ప్రమాదాలు జరుగుతాయని విద్యుత్ ఎఇ రామమూర్తి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వ్యవసాయ బావుల వద్ద రైతులు మొక్క జొన్న పంటల్లో మూగజీవులు, మనుషులు రాకుండా బైండింగ్ వైర్లు, జే వైర్లు చుట్టి పెట్టి 11కేవికి తగిలిస్తున్నారన్నారు. ఇలా చేస్తే ప్రమాదాలు జరుగుతాయన్నారు. దేశాయిపల్లి ఫీడర్, ముద్దునూరు రేబల్లె గుడిమహేశ్వరం ఫీడర్ చానల్ క్రింద రైతులు ఇలా చేస్తున్నారు. రైతులు ఇలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ సరఫరా ఉండి ప్రమాదాలు జరిగుతాయన్నారు. ఇలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోంది

**సామాన్యులకు రాష్ట్రంలో న్యాయం జరిగే పరిస్థితి లేదు**

**అప్పులు చేయడంలో సామాన్యులు రెండవ స్థానంలో ఉన్నారు**

**బంగారు తెలంగాణ ఎవరికి వచ్చిందో రాష్ట్ర ప్రజలు గమనించాలి**

**కాంగ్రెస్ మాజీ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మరళీధర్ రావు**

**వరంగల్ ప్రభాతవార్త మార్చి 17:**

తెలంగాణ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం జరుగుతుందని సామాన్యులకు న్యాయం జరిగే పరిస్థితి తేదని అన్నారు. శుక్రవారం వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 33వ డివిజన్‌లోని ముద్దసాని శ్రీను, కోడెం శివకృష్ణ, కత్తెరశాల శ్రీధర్‌ల ఆధ్వర్యంలో పెరుక వాడ, సాకరాసికుంట, శాంతినగర్, సిరంగి రాజారాంతోట కాలనీల్లో హాత్‌సే హాత్ జోడో కొనసాంగింది. డివిన్ ప్రజలను కలుస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలనుసుకుంటూ డివిజల్లో పాద యాత్రను అడిగి తెలసుకున్నారు. టిపిసిసి అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో ప్రారంభించిన హత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా స్తానిక డివిజన్ నాయకులతో, కాలనీ వాసులతో ప్రజలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పాదయాత్రలో బాగంగా డివిజన్‌లో ప్రతి కాలనీలో స్థానిక నాయకులతో కార్యకర్తలతో అభిమానులతో కలిసి పర్యటించి డివిన్ సమస్యలను ప్రజలనుండి అడిగి తెలుసుకుంటూ పాదయాత్రను కొనసాగించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వైఫల్యాలతో అధికార అభద్రతా భావంలోకి కూరుకు పోయిందని అన్నారు. అహంకారం అధికార దర్వినియోగం డివిజన్ స్థాయివరకు చేరుకుందని ప్రజా సమస్యలకంటే అక్రమాలకు అక్రమార్జనకు బరి తెగించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాకుంటే తెలంగాణ ఎడారిగా మారే ప్రమాధం ఉందని రాష్ట్రం అప్పుల ఊభిలోకి కూరుకు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తూర్పు నియోజకవర్గంలో కనీసం రోడ్లు కూడా వేయని పరిస్థితులు ఉన్నాయని సాకరాసికుంట మరమ్మతులకు ఏడాది కాలం పట్టడం విడ్డూరంగా ఉందని హెద్దేవ చేశారు. సాకరాసికుంట నాళా నిర్మాణంతో నిత్యం వచ్చిపోయే సమారు లక్ష వరకు ప్రజలకు రాకపోకల్లో ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సామాన్యులకు సైతం సమన్యాయం జరుగుతుందని నగరంలో ఏ డివిజన్‌లో చూసినా మంచి నీటి ఎద్దడి తాండవం చేస్తుందని అన్నారు. కమీషన్ల కోసమే అరాచకం సృష్టించడంతో కాంట్రాక్టులు పనులు నిలిపివేస్తే అభివృద్ధి ఎలా సాధ్యం అవుతుందని ప్రశ్నించారు. వరంగల్ తూర్పు ప్రజలు అధికార పార్టీ అక్రమాలను గమనించాలని రానున్న ఎన్నికల్లో కొండా దంపతులను గెలిపిస్తేనే సుస్థిర పాలన అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, మడిపెల్లి కృష్ణ, కోడెం శివకృష్ణ, కత్తెర శాల శ్రీధర్, కూచన రవిందర్, కోదాటి అనిల్, కోడం దినేష్ తదితరులు పాల్గొన్నారు.





# లీడర్, క్యాడర్ లేని పార్టీలను నమ్మొద్దు

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్ ఫక్రోద్దీన్... తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు ఫక్రోద్దీన్ షేక్ శుక్రవారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లీడర్ క్యాడర్ లేని పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీని తిరస్కరిస్తున్న పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో మేము చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మైనార్టీ రాష్ట్ర నాయకులు షేక్ ఫక్రోద్దిన్ నేతృత్వంలో ఫకీర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. నా ఊపిరి ఉన్నంత వరకు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఫక్రోద్దిన్‌కు అందుబాటులో ఉంటారని, ముస్లిం మైనార్టీలకు అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఇందులో భాగంగా షేక్ ఫక్రోద్దిన్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తూర్పులో ఎమ్మెల్యే నరేందర్ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి గత నాయకులు నియోజకవర్గాన్ని ప్రజలను ఇన్నేళ్లు పట్టించుకోక పోవడం నమ్ముకున్న వారిని వాడుకొని వదిలేశారని ప్రస్తుతం ఎమ్మెల్యే నరేందర్ మంచితనం నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నానని నిర్మోహమాటంగా తేల్చి చెప్పారు. అనంతరం మైనార్టీ ఫకీర్ సంఘం నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నరేందర్ పాల్గొని వారికి లేబర్ కార్డుల పంపిణి, పెన్షన్ల గురించి ముఖ్యంగా ఫకీర్ సంఘంలో ఉన్నటువంటి చిరువ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని తప్పక పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఫకీర్ల కుల సంఘం జిల్లా అధ్యక్షులు ఉల్ఫాత్, నాయకులు ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ స్వచ్ఛోత్సవ్- 2023 కార్యక్రమం

**ఉత్తర్వులు జారీ చేసిన సీడీఎంఏ.. మహిళా దినోత్సవ ముగింపు వేడుకల్లో బ్యానర్‌ను ఆవిష్కరించిన మేయర్, కలెక్టర్**




**ప్రభాతవార్త- పోచమ్మమైధాన్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వచ్ఛోత్సవ్ 2023 పేరుతో మార్చి 7 నుండి 30 వరకు పోటీలు నిర్వహించాలని సీడీఎంప ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంరద్భంగా పురస్కరించుకొని వరంగల్ బల్దియా ఆధ్వర్యంలో అంతర్జాతీయ దినోత్సవ ముగింపు ఉత్సవ వేడుకల సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రవీణ్య సంయుక్తంగా స్వచ్ఛుత్సవ్-2023 బ్యానర్‌ను ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో విమెన్ ఇన్ స్వచ్ఛత నుండి ఉమెన్ లీడ్ స్వచ్ఛతకి మారడాన్ని మూడు వారాల పాటు జరుపుకోవాలని పేర్కొన్నారు. పారిశుద్ధ్యం వ్యర్ధ పదార్థాల నిర్వహణలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత అవార్డులను ప్రధానం చేయనున్నారు. 29 మార్చి 2023న జరిగే స్వచ్ఛ మషాల్‌లో భాగంగా మహిళల నేతృత్వంలోని పౌరుల వార్డు స్థాయి సామూహిక సమీకరణను ఐక్య రాజ్యసమితి యూఎన్‌వో జనరల్ అసెంబ్లీ జీరో వేస్ట్ అంతర్జాతీయ దినంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు బల్దియా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పింపిణీ చేసిన ఎమ్మెల్యే

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 17:**

గ్రేటర్ వరంగల్ 66వ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన పిట్టల ముక్తీశ్వర్, సధ్దాల శివమణిలకు మూడు లక్షల ఇరువై ఐదువేల రూపాయాల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ పంఫిణీ చేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆరోగ్య సంజీవిని అని కెసిఆర్ ప్రజలకోసం ప్రవేశ పెట్టిన ప్రత్యేక సంక్షేమ పథకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




వరంగల్ వార్త


# జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసకోవాలి

**టిఎన్‌జీవోస్ అధ్యక్షుడు గజ్జల రామ్‌కిషన్**



**వరంగల్ ప్రభాతవార్త మార్చి 17:**

వరంగల్ జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసకోవాలని టిఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు గజ్జల రామ్‌కిషన్ అన్నారు. ఆమన అధ్యక్షతన టిఎన్‌జీవోస్ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అంధజేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బిసి వెల్ఫేర్‌లో విధులు నిర్వహిస్తున్న హస్టన్ వెల్ఫేర్ అధికారులను మానసికంగా వేధింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. వారి వద్దనుండి డబ్బులు వసూల్ చేస్తున్నాడని డబ్బులు ఇవ్వకుంటే హస్టల్లకు కెటాయిచిన బడ్జెట్ సకాలంలో విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నాడని అన్నారు. హస్టన్ అద్దె భవణాలకు అద్దె చెల్లించకుండా అలసత్వం చేస్తున్నాడని హస్టల్ నిర్వాహకులకు ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని వివిరాంచాడు. సదరు అధికారిపై గతంలో పని చేసిన నిజామాబాద్‌లో విధులు నిర్వహించి నప్పుడు అనేక అవినీతి అరోపలను ఎదకురుకునాడని గుర్దు చేశారు. సదరు అదికారిపై విచారణ జరిపి ఉధ్యోగ సిబ్బందిన హస్టల్ నిర్వాహకులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, హస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఫోరం అధ్యక్షుడు వీరన్న, కార్యదర్శి రవికుమార్, జోసుఫ్, రవిందర్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మగ్గం వర్కర్లకు ట్రైనింగ్ సర్టిఫికేట్లు పంపిణి



**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 17:**

మండల కేంద్రంలోని వంగపాడు గ్రామంలో ఎఫ్ఎంసి సాంఘీక సేవా సమితి మండల కోఆర్డినేటర్ ఈసంపెల్లి సధర్శన్ ఆధ్వర్యంలో 45రోజుల మగ్గం ట్రైనింగ్ శిక్షణ ముగింపులో బాగంగా ట్రైనర్స్‌కు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వనం సిఈవో నిర్మల సిస్టర్ హాజరై శిక్షణ పూర్తి చేసిన ట్రైనర్స్‌కు సర్టిఫికెట్లు ఆవార్డలను పంపిణీ చేశారు. ఈ సంధర్బగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం కృషితో ఎదగాలని ఆర్ధిక అభివృద్ధిని సాధించి కుటుంబాలను పోషిస్తున్నారని అన్నారు. గ్రుహినీలకు ఎంతో ఆర్ధికంగా ఎదగడానికి మగ్గం వర్క్స్ ఎంతో ఉపయోగ పడుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి ప్రాజెక్టు మెనేజర్ బత్తుల కరుణ, జిల్లా కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, అంగన్వాడి టీచర్ జ్యోతి, వీణ, సమ్మక్క, అయిత లత, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి

కొడకండ్ల, మార్చి17 ప్రభాతవార్త : మండలంలోని ఏడునూతుల గ్రామానికిచెందిన మురారి శెట్టి నాగజ్యోతి కుటుంబాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శి ంచారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలువల్లి నివాళులర్పి ంచారు. అనంతరం నాగజ్యోతి మృతికి గల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెతండ్రి మురారిశెట్టి సమ్మయ్య, అతని భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి అండగా ఉంటామని తెలిపారు. అదేవిధంగా ఇదే గ్రామానికిచెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెలికట్టె వెంకన్న ఇటీవల మరణించగా వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని మంత్రి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు వైస్ ఎంపీపీ ఆర్థికసాయం



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి17 ప్రభాతవార్త : మండలంలోని తాటికొండ గ్రామంలోని రెండవ వార్డులోని గునిగంటి మల్లయ్య గురువారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈసందర్భంగా శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అంద చేశారు. అదేవిధంగా శివునిపల్లి గ్రామానికిచెందిన జర్నలిస్టు చిలగాని విజయ్ భార్య శోభ అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరా మర్శించిన సర్పంచ్ చల్లా ఉమా దేవి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి రూ.5వేలు ఆర్థికసాయం అందచ ేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఉపసర్పంచ్ మారపాక రాము లు, వార్డుసభ్యులు బోయిని ఎల్లయ్య, ఉమ్మగోని రమ, మారపాక రేణుక, గ్రామశాఖ అధ్యక్షులు పొన్నంశ్రీనివాస్, జిల్లా నాయకులు సనాది రాజు, గ్రామపెద్దలు మల్లేశం, వెంకటమల్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత, క్యాలెండర్ ఆవిష్కరించిన సినీనటుడు సుమన్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : త్రైత సిద్ధాంత పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వ రులు వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధసేవాసమితి జనగామ కమిటీ సభ్యులు కొన్నె ఉపేందర్ ఆధ్వర్యంలో సినీ నటుడు సుమన్, జపాన్‌కరాటే అసోసియేషన్ చైర్మన్ సుమన్ తల్వార్ లు త్రైత సిద్ధాంత భగవద్గీత, త్రైత శకం 45వ తెలుగు క్యాలెండర్‌ను శుక్రవారం వారు ఆవిష్కరించారు. తెలుగు క్యాలెండర్, భగవద్గీత చాలా బాగుందని ఈసందర్భంగా వారు సంతోషం వ్యక్తం చేస్తు తీసుకున్నట్లు ఉపేందర్ తెలిపారు. అనంతరం వారు మాట్లా డుతూ సృష్టి ఆరంభం యుగాది నుంచి ఆరంభం అయ్యింది కావున ఈ త్రైత శకం క్యాలెండర్ చైత్రమాసం నుంచి పాల్గుణ మాసం వరకు తెలుగు క్యాలెండర్ ప్రకారం ఆధ్యాత్మికంగా రూపొందించబడిందని తెలిపారు. కార్యక్రమంలో రాపోలు సుదర్శన్, స్టేట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎగ్జామినర్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడ రవి, అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బండిసంజయ్ అరెస్ట్ అప్రజాస్వామికం



పాలకుర్తి, మార్చి17 ప్రభాతవార్త : టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్ చేపట్టిన నిరసన దీక్షను బీఆర్ఎస్ ప్రభుత్వం భగ్నం చేసే ప్రయత్నంలో భాగంగా బండిసంజయ్‌ని ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో సహా ముఖ్యనాయకులను అప్రజాస్వామికంగా అరెస్టు చేశారని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెచ్చుకున్న తెలంగాణలో నియామకాల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ పేపర్ లీకేజీ చేయించి నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. పేపర్ లీకేజీకి సంబంధించిన మంత్రులను బర్తరఫ్ చేయాలని నిరస్తున్న బీజేపీ నాయకులను అరెస్టు చేయడం తగదన్నారు. సమావేశంలో మండలశాఖ అధ్యక్షుడు కె.శ్రీకాంత్, సోమేశ్వర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్‌తో అధిక లాభాలు



జఫర్‌గడ్, మార్చి17 ప్రభాతవార్త : ఆయిల్ మొక్కలతో రైతులకు అధిక దిగుబడితోపాటు అత్యధిక లాభాలు పొందవచ్చునని ఆయిల్‌ఫామ్ డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి రామకృష్ణ అన్నారు. శుక్రవారం జఫర్‌గడ్ మండలంలోని తిమ్మంపేట గ్రామంలోగల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫామ్ మక్కలు నాటారు. ఈసందర్భంగా జిల్లా ఇన్‌చార్జి రామకృష్ణ రైతులు తప్పనిసరిగా వ్యవసాయ పొలాల్లో ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటడం వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని, అంతేగాకుండా ఆయిల్‌ఫామ్ మొక్కలకు ప్రభుత్వ పరంగా సబ్సిడీ సైతం ఉంటుందని రైతులు సబ్సిడీ సైతం పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ వరుణ్, రైతులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## దిశకు జరిగిన న్యాయమే ప్రీతిబాయికి జరగాలి



కొడకండ్ల, మార్చి17 ప్రభాతవార్త : దిశకు జరిగిన న్యాయమే డాక్టర్ ప్రీతి బాయికి జరగాలని పాలకుర్తినియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్‌నాయక్ డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ప్రీతిబాయి కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన మంత్రి దయాకర్‌రావుకు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా మంత్రితో వారు మాట్లాడుతూ గతంలో దిశ సంఘటన జరిగినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకున్నారో అలాగే ప్రీతి ఘటనకు కారకుడైన సైఫ్‌ను ఉరితీయడమే లేదా ఎన్‌కౌంటర్ చేయడమో చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేయూ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలను సస్పెండ్‌చేసి వారిపై హత్యానేరం నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి దోషులకు చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ధరావత్ సుధీర్‌నాయక్, జాటోతు సిద్దు, హరిచందర్‌నాయక్, మేమానినాయక్, సురేష్‌నాయక్, నిఖిల్, కృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

## ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

పాలకుర్తి, మార్చి17 ప్రభాతవార్త : సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాల య సంస్థ ద్వారా ప్రవేశాలకు ఈనెల 20వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.

## వైస్‌చైర్మన్ విజయ్‌కి పలువురి అభినందనలు



రఘునాథపల్లి, మార్చి17 ప్రభాతవార్త : జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా నియమితులైన రఘునాథపల్లి మండల టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్‌కి పలువురు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో జడ్పీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్య క్షులు, స్థానిక జడ్పీటీసీ బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్య క్షులు స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అతి చిన్నవయసులోనే జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్‌గా నియమితులైన ముసిపట్ల విజయ్, జనగామ మార్కెట్‌కు వన్నెతెచ్చి రైతుల సంక్షేమానికి కృషిచేయాలని వారు తెలిపారు.

పాలకుర్తి వార్త

# పేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి

**-ఎమ్మెల్యే డా.టి.రాజయ్య**

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి17 ప్రభాతవార్త :

రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి దళితబంధు అందుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 51 మందికి రూ.14,37,800 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందచేయడం జరిగిందన్నారు. ఈ పథకంలో ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అపర సంజీవనిలా నిలుస్తుందన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన చికిత్సకోసం సీఎం కేసీఆర్ సీఎం ఆర్‌ఎఫ్ ద్వారా ఎల్‌ఓసీ అందించి ఆదుకుంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని అన్నికులాల వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు



దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, వార్డుసభ్యురాలు బొల్లు మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, వారాల రమేష్, జిల్లా నాయకులు కేశిరెడ్డి, మనోజ్‌రెడ్డి, రంగు రమేస్, మోటం ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఆయూష్ శాఖ వైద్యవిధానంపై అవగాహన



జనగామ రూరల్, మార్చి17 ప్రభాతవార్త :

తెలంగాణ ఆయూష్ విభాగం, జనగామ జిల్లా ఆయూష్ నోడల్ అధికారి డా.గో.యస్.కె.ధర్మరాజు ఆధ్వర్యంలో శుక్రవారం జనగామ మండలం చౌడారం గ్రామంలోని కేజీబీవీ పాఠశాలలో ఆయూష్‌శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా బ్రాహ్మి గుళికలను, రాగి లడ్డులను 9,10వ తరగతి విద్యార్థులకు అందచేశారు. ఈ బ్రాహ్మి గుళికలు విద్యార్థుల మానసిక ఎదుగుదల, జీవిక శక్తి పెరగడానికి దోహదపడుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్‌కుమార్, డా.మమత, డా.అరుణ, అంగలదేవి, సతీష్‌రెడ్డి, భాగ్యలక్ష్మీ, రాఘవేంద్ర ఫార్మసిస్టులు, పాఠశాల ఇన్‌చార్జి అనూప్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్‌బిబి ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తె, మట్టెలు అందచేత

రఘునాథపల్లి, మార్చి17 ప్రభాతవార్త :

మండలకేంద్రంలో ఎల్‌బిబి ట్రస్టు చైర్మన్ లగిశెట్టి బాలమణి భిక్షపతి దంపతులు ఆడపిల్ల పెళ్లికి ట్రస్టు ద్వారా పుస్తె, మట్టెలు అందచేశారు. శుక్రవారం ఎల్‌బిబి ఫంక్షన్ హాల్‌లో చిల్పూర్ గ్రామానికిచెందిన నలమల రేణుక-వెంకటయ్య దంపతులు కొంతకాలంగా రఘునాథపల్లిలోనివాసం ఉంటూ వాసవిమాత దేవాలయంలో వాచ్‌మెన్‌గా సేవలు అందిస్తు కడుపేదరికంలో ఉంటున్న సందర్భాన్ని ట్రస్టు అధినేత వారికి ఆశ్రయం కల్పించి వారి కుమార్తె పెళ్లి నిమిత్తం సుమారు రూ.50వేల విలువగల వివిధ వస్తువుల రూపేన, పుస్తె, మట్టెలు, భోజన సామాగ్రి, ఫంక్షన్‌హాల్ సమకూర్చి సేవాగుణాన్ని చాటుకున్నారు. ఒక పేదింటి ఆడపిల్లను తనవంతు కర్తవ్యంగా సమాజంలో ఒక కుటుబాన్ని ఆదుకునే దిశగా ట్రస్టు సభ్యులకు శ్రీరామదాసు భజన మండలి రాష్ట్ర శాఖ అధ్యక్షులు మాన్యపు సిద్దేశ్వర్ అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## ఇప్పల్‌తండాలో ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త



నర్సంపేట మండలం ఇప్పలతండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యా యులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా ధరవాత్ అనుశ్రీ, మండల విద్యాశాఖాధికారిగా ధరావత్ రజేష్, బానోతు లావణ్య, దారావత్ సాయి చరణ్, దరావత్ కిరణ్‌కుమార్‌లు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందినేని వెంకటేశ్వరరావుకి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్ణచందర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నర్సంపేట డిపో ఎస్టీఐగా పెద్ది రవీందర్ బాధ్యతలు స్వీకరణ



నర్సంపేట, మార్చి 17, ప్రభాతవార్త

ఆర్టీసి నర్సంపేట డిపో ఎస్టీఐగా పెద్ది రవీందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్టీఐ ఏపీపీ కుమార్ వరంగల్-2 డిపోకి బదిలీ అయ్యారు. 1985 బ్యాచ్‌కు చెందిన పెద్ది రవీందర్ ఆర్టీసీలో డ్రైవర్, ఏడీసీ, ఆయిల్ డీసీ వరంగల్ ఉమ్మడి జిల్లాకు స్కాడ్ ఇంచార్జీ భూపాలపల్లి డిపోకి ఎస్టీఐగా పని చేసిన ఆయన నర్సంపేట డిపో ఎస్టీఐగా బాధ్యతలు స్వీకరించారు. పెద్ది రవీందర్ గతంలో నర్సంపేట డిపోలో సుమారు 25 సంవత్సరాలు విధులు నిర్వర్తించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నెక్కొండ, మార్చి 17, ప్రభాతవార్త



నెక్కొండ కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఈదునూరి సూదా యాకయ్య దంపుతుల కుమార్తె ఆర్య ప్రశాంత్‌ల వివాహానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొమ్ము రమేష్‌యాదవ్, తాటిపెల్లి శివకుమార్, ఉపసర్పంచ్ వీరభద్రం, పొడిశెట్టి సత్యం, కొణిజేటి బిక్షపతి, రావుల భాస్కర్‌రెడ్డి, వనం యాకంతం, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భోనం సమర్పణతో ప్రారంభమైన జాతర

నల్లబెల్లి, మార్చి 17, ప్రభాతవార్త



ప్రతి రంఎడేళ్లకోసారి నల్లబెల్లి మండలంలోని బోల్లోనిపల్లి శివారు పోచంపల్లిలో జరిగే బద్దిపోచమ్మ జాతర మొదట బంగారి బోనం సమర్పణతో ప్రారంభం అవుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం బోల్ల కుటుంబ ఆడపడుచు, పూజారులు కూన రమ స్వామిలు దేవాలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టగా మొదటి బంగారు బోనంగా బోల్లవారి ఇంటి నుండి మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపిపి బోల్ల యశోద బంగారు బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించడంతో జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. అనంతరం జాతర ప్రాంగణంలోని దేవాలయం ముందు వెండి పందిరి కింద మహిళలు వేల సంఖ్యలో భోనాలను అమ్మవారికి సమర్పించారు. అనంతరం యశోద లక్ష్మయ్య దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. వీరితో పాటు కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## మొగిళయ్య దంపతును పరామర్శించిన బలగం చిత్ర యూనిట్ బృందం

నర్సంపేట/దుగ్గొండి, మార్చి 17, ప్రభాతవార్త

బలగం సినిమాలో గీతాలాపన చేసిన దుగ్గొండి మండల కేంద్రానికి చెందిన పస్తం కొమురమ్మ మొగిళిలయ్యలను చిత్రయూనిట్ బృందం గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. దుగ్గొండి గ్రామానికి చెందిన వీరు కళాకారులుగా ఊరూరు తిరిగి కతలు చెప్పి జీవనం కొనసాగించే వారు. కాగా ఇటీవల విడుదలైన బలగం సినిమాలో కొద్దిపాటి పాత్రను పోషించి పాటపాడిన మొగిలయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. అతడు కనుచూపు కోల్పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇట్టి విషయం తెలుసుకున్న సినిమా రచయిత కాసర్ల శ్యామ్ డైరెక్టర్ వెల్లండి వేణు, యూనిట్ సభ్యులు ఆకునూరి దేవన్న, బాలు, నర్సంపేట సీఐ పులిరమేష్‌గౌడ్‌లు వీరిని పరామర్శించి రూపాయలు లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వేణు మాట్లాడుతూ మొగిళయ్య కుటుంబానికి చిత్ర యూనిట్ సభ్యులు అండగా ఉంటామని భవిష్యత్‌లో వారికి అండగా ఉంటామని తెలిపారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించిన సింగపురం ఇందిర



స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి17 ప్రభాతవార్త :

మండలంలోని శివునిపల్లి గ్రామానికిచెందిన రిపోర్టర్ విజయ్ భార్యశోభారాణి అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈసందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర వారి కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. ఇందిరతోపాటు జనగామ జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు విజయ్‌మేరి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దిలీప్‌రెడ్డి, మండల అధ్యక్షులు శిరీష్‌రెడ్డి, రఘునాథపల్లి మండల అధ్యక్షులు కోళ్లరవి, మహిళ మండల అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు సింగపురం వెంకటయ్య, కోరుకొప్పుల మహేందర్ పాల్గొన్నారు.

## యునాని వైద్యవిధానంపై మెడికల్ క్యాంపు

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి17 ప్రభాతవార్త :

డివిజన్‌పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ ఆయుష్ శాక యునాని వైద్యశాల స్టేషన్‌ఘన్‌పూర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సాంప్రదాయ వైద్యవిధానాలపై ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ జునైది మాట్లాడుతూ యునాని ఔషదం కఫం, రక్తం, పసుపు పిత్తం, నలుపుపిత్తం అనే నాలుగు సిద్ధాంతాలపై ఆధారపడి ఉంటుందన్నారు. రోగ నిర్ధారణ, పల్స్ రీడింగ్, మూత్రం, మలపరీక్షలతో తెలుస్తుందన్నారు. యునాని ఔషధాన్ని వైద్యుల సూచనల ప్రకారం వాడితే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు యునాని కిట్స్, రాగిలడ్డు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ నయీమ్ ఉన్నిస, ఆయుష్ ఫార్మాసిస్ట్ శివరాం, సౌజన్య, ప్రిన్సిపాల్ సుహాసిని, ఏఎన్‌ఎం ఎం.లక్ష్మీ, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాద బీజేపీకి చరమగీతం పాడాలి

## ఏకతాటిపైకి పార్టీలు రావాలి

## నేడు భూపాలపల్లిలో జన చైతన్య యాత్ర

*భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త*

మతోన్మాద బీజేపీకి చరమగీతం పాడటం కోసం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జె వెంకటేష్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని శ్రామిక భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ మతోన్మాద, కార్పోరేట్ విధానాలకు వ్యతిరేకంగా సంక్షేమం, మత సామరస్యం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం సీపీఎం అఖిల భారత కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో 17 నుండి 29 వరకు జనచైతన్య యాత్రలు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. మోదీ, అమిత్‌షాల నేతృత్వంలో కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ, 23 కోట్ల మందిని పేదలుగా చేశారని, దేశమంటే అంబానీ, అదానీల సొత్తుగా మార్చేశారని, 2014 నుండి పెరుగుతున్న ధరల మూలంగా కార్పోరేట్లు వేలాది కోట్లను సంపాదించారని ఆరోపించారు. లక్షల కోట్ల నల్లధనంను తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షల చొప్పున ఇస్తామని ఎన్నికల వాగ్దానం చేసిన మోదీ గద్దె ఎక్కినాక తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనం వాడే ప్రతి వస్తువుపై జీఎస్టీని విధించి పేద మధ్య తరగతితో పాటు అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా కొల్లగొడుతూ కార్పోరేట్ సంస్థలకు



మాత్రం రాయితీలను కల్పించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల కల్పిస్తామని హామీ ఇచ్చి నేటి వరకు నిరుద్యోగంను పెంచారని ఆరోపించారు. ఏటా 200 పనిదినాలు రోజుకు రూ 600 కూలి ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని, అందుకు విరుద్ధంగా ఉపాధి హామీ పథకంను ఎత్తివేయాలని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ చట్టంను అమలు చేసేందుకు రాష్ట్రాలపై ఒత్తిడి చేస్తుందని, మోదీ విధానం వలన ఏటా 12,600 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, కనీస మద్దతుధర చట్టం అమలు చేయాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో హిందూయేతర మతాలపై దాడులు సాగిస్తున్నారని, దళిత, గిరిజన, మహిళ, మైనార్టీ, బీసీలపై నిరంతరం దాడులు జరుగుతున్నాయని, చివరికి న్యాయవ్యవస్థను సైతం తన పరిధిలోకి తీసుకురావాలని మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. గవర్నర్ల వ్యవస్థ ఆర్ఎస్ఎస్ నాయకులతో నింపి రాష్ట్రాల హక్కులను కాలరాస్తుందని, మత సామరస్యానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. తరతరాలుగా పోరాడి సాధించుకున్న రిజర్వేషన్లను నిరుగార్చేందుకు కేంద్రం పూనుకుం టుందని, ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం ద్వారా రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు బీజేపీ పాలనకు చరమగీతం పాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఇందులో భాగంగా పార్టీలను ఏకం చేయటంలో భాగంగా సీపీఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలను నిర్వహించటం జరుగుతుందని, ఈనెల 29న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ముగింపు కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా శనివారం పట్టణంలోని వారంతపు సంత మైదానంలో జన చైతన్య యాత్ర నిర్వహిస్తున్నందున అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు హాజరు అవుతున్నందున ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వెంకటేష్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు, జిల్లా నాయకులు కంపేటి రాజయ్య, వెలిశెట్టి రాజయ్య, శ్రీకాంత్, దామెర కిరణ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి బ్రాంచీ సెక్రటరీగా హుస్సేన్

*భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ హుస్సేన్‌ను సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్‌టియుసి) భూపాలపల్లి ఏరియా మినిస్టీరియల్ స్టాఫ్ ఇంచార్జీగా, బ్రాంచీ సెక్రటరీగా నియమించారు. ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సంజీవరెడ్డి ఆదేశాల మేరకు ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరి బి జనక్‌ప్రసాద్ నియమించారు. గత 20 సంవత్సరాలుగా ఐఎన్‌టియుసిలో పనిచేస్తూ పలు పదవులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గుర్తించిన అదిష్టానం ఈ నియామకం చేపట్టింది. అదిష్టానం తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించి, యూనియన్ బలోపేతంకు కృషి చేస్తామని షేక్ హుస్సేన్ ప్రకటించారు. బ్రాంచీ కార్యదర్శిగా నియమించిన డాక్టర్ సంజీవరెడ్డి, జనక్‌ప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా షేక్ హుస్సేన్‌ను కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, ఉపాధ్యక్షుడు జోగ బుచ్చయ్య, కేంద్ర కమిటీ నాయకులు రఘుపతిరెడ్డి, నాయకులు బొద్దు అశోక్, బేతెల్లి మదుకర్‌రెడ్డి, కుడుదుల శంకర్, వేణుగోపాల్, రాములు తదితరులు అభినందించారు.

# వ్యవసాయానికి అనుభందంగా చేపల పెంపకం చేపట్టాలి

*మామునూర్ ప్రభాతవార్త మార్చి 17:*

కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ పివి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయంల ఆధ్వర్యంలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి వారి సౌజన్యంతో మిశ్రమ చేపల పంపకంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.ఎన్ రాజన్న, కృషి విజ్ఞాన కేంద్రం ప్రదాన శాస్త్రవేత్త హన్మకొండ జిల్లా మత్స్య శాఖ అధికారి డా.భారతి, జనగాం జిల్లా మత్స్య శాఖ అధికారి నాగులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజుల శిక్షన అనంతరం రైతులకు ప్రశంశా పత్రాలను అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ ఐదు రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న రైతులు స్వయం ఉపాధి చేపల పెంపకం చేపట్టాలని ఇతర రైతులకు సూచనలు సలహాలు ఇవ్వాలని సూచించారు. నిరుద్యోగ యువత వ్యవసాయం అనుభదంగా శాస్త్రీయంగా చేపల పెంపకం చేపట్టి అదనపు అదాయం పొందుతూ ఆర్థికంగా పురోగతి చెందాలని అన్నారు. చేపల పెంపకంలో ఆవశ్యకత చేపల సాగుకు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న వివిద పథకాలు వివరించారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

## అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా:చీఫ్ విప్

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*



కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా, అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా అని ప్రభుత్వ చీఫ్ విప్ ,పశ్చిమ శాసనసభ్యులు, బీఆర్ఎస్ జార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.హంటర్ రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం,కేటీఆర్ టూర్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఆపదలో ఉంటే ఆదుకునే కుటుంబ సభ్యుడనైతా అని అన్నారు.పని ఒత్తిడిని జయిస్తూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఉద్యమకారులను,పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తా అని,సాధ్యమైనంత మందికి పార్టీ పరంగా,ప్రభుత్వ పరంగా,వ్యక్తిగతంగా సాయపడుతానని హామీ ఇచ్చారు.

-కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం...

రాష్ట్ర పురపాలక, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కేటీఆర్ పాల్గొననున్న 23న కుడా గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేద్దాం అని కార్యకర్తలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం విజయ్ భాస్కర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మైనార్టీ కమిషన్ మెంబర్ దర్శన్‌సింగ్, మాజీ మేయర్ గుండా ప్రకాష్, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పల్లా పద్మావతి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# తక్కువ ప్రీమియంతో అత్యధిక బోనస్

## అందరికి అందుబాటులో భీమా కల్పన

*భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త*



ప్రతి కుటుంబానికి భీమా కల్పించటం కోసం తక్కువ ప్రీమియంతో అత్యధిక బోనస్‌తో భారత తపాల శాఖ 140 ఏళ్ల కిందట తపాల జీవిత భీమాను రూపకల్పన చేసిందని భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని ఉప తపాల కార్యాలయంలో శుక్రవారం తపాల ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ మేళా నిర్వహించగా పలువురు బ్రాంచీ పోస్ట్ మాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ ఈ భీమా తొలుత కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే అందుబాటులో ఉండగా, ఇప్పుడు డిగ్రీ, ఐటిఐ పూర్తి చేసిన వారందరందికి అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని అన్నారు. తపాల జీవిత భీమాలో చేరటానికి 19 నుండి 55 సంవత్సరాల వారు అర్హత కలిగి ఉండి ఒక లక్ష నుండి 50 లక్షల వరకు ఇన్సురెన్స్ చేసుకునే అవకాశంతో పాటు మద్యలో లోన్ తీసుకునే సదుపాయం కలదని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు భీమా సౌకర్యం కల్పించటం కోసం ప్రత్యేకంగా గ్రామీణ తపాల జీవిత భీమా ద్వారా 10 లక్షల వరకు భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రతి ఇంటిలో తపాల పథకం ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న తపాల శాఖ ఏదేని అనుకోని సంఘటన జరిగి కుటుంబం చిన్నాభిన్నం కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రతి ఒక్కరికి ఇన్సురెన్స్ అందుబాటులో ఉండి ప్రజలందరికి వర్తింపచేయటం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఆర్‌పిఎల్ఐ, పిఎల్ఐ మేళా కార్యక్రమాలను నిర్వహించామని సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. తపాలశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూపాలపల్లి సబ్ డివిజన్ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులంతా కలసి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు కృషి చేయాలని కోరారు. రేగొండ, చిట్యాలలో, చెల్పూర్, గణపురం, కేటీపిపి, భూపాలపల్లి సబ్ పోస్టాఫీస్ పరిధిలో మేళా నిర్వహించినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతంలోని వారికి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బెనిఫిట్స్ పొందే అవకాశం కలిగిన పాలసీలను వివరించి లక్ష్యంను చేరుకునేందుకు సహకరించాలని కోరారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్చి 31 వరకు ఈ పాలసీలో చేరిన ఖాతాదారులకు ఈ ఆర్థిక సంవత్సరం పూర్తి బోనస్ అభిస్తుందని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని భూక్య విజయ్ కోరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి తపాల శాఖ సబ్ పోస్ట్‌మాస్టర్ ఖలీల్‌పాష, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబ పాలన పతనం మొదలైంది

*భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త*



రాష్ట్రంలో నియంత కేసిఆర్ కుటుంబ పాలన పతనం మొదలైందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు కన్నం యుగేందర్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మేదావులు పోరాటం చేశారని పోరాడి కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతుందని, ఈ అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడాలనే లక్ష్యంతో మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాద్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో బీజేపీ బలపరచిన అభ్యర్థి ఎవిఎన్ రెడ్డిని గెలిపించటం కేసిఆర్ కుటుంబం పతనానికి సూచన అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ కుటుంబం, బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకంగా ఉన్నారని, రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావటం ఖాయమని అన్నారు. నాయకులు చదువు రాంచంద్రారెడ్డి, గొర్రె శశికుమార్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# సమాజహితం కోసం పుస్తకాలు దానం చేయాలి



మహబూబాబాద్,నెహ్రూసెంటర్,మార్చి17,(ప్రభాతవార్త): మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి గ్రంథసేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మేధావులు, పుస్తకప్రియులు, రచయితలు, కవులు, కళాకారులు, అభ్యుదయవాదులు, ఉపాధ్యాయులు విద్యావంతుల సమాజహితం కోసం పుస్తకాలను విరాళంగా ఇవ్వాలని అన్నారు. తమ వద్ద ఉన్న పుస్తకాలను ర్యాక్‌లలో పరిమితం కాకుండా జిల్లాలో ఉన్న 14గ్రంథాలయాలకు పుస్తకదానం చేసి భావితరాలకు ఉపయోగపడాలని నవీన్‌రావు కోరారు. ఎన్నో అమూల్యమైన అద్భుతపుస్తకాలు చిత్తుకాగితాల్లా మారి బజారులో మిఠాయిపొట్లాలు కట్టుకోవడం, చెత్తకుప్పలో పడవేయడం, మరికొన్ని చోట్ల విలువైన పుస్తకాలు చెదలుపట్టి పనికిరాని స్థితికి చేరుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు మీ గుర్తుగా అందజేసేందుకు గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో సేకరణ కార్యక్రమం చేపట్టినట్లు నవీన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు విజ్ఞానాన్ని అందించే విలువైన పుస్తకాలు జిల్లాలో ఆయా గ్రంథాలయాలకు బహుకరించి గ్రంథాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లావాసులను గుడిపూడి నవీన్‌రావు కోరారు.

## ఆరోగ్యం పట్ల శ్రద్ధచూపాలి

డోర్నకల్,మార్చి17,(ప్రభాతవార్త): గర్భిణీలు, చిన్నారులు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని బొడ్రాయితండ గ్రామసర్పంచ్ తేజావత్ గమ్మిరాజునాయక్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీల ఆధ్వర్యంలో మహిళా శిశుమాసోత్సవాలను నిర్వహించి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా మహిళల, నవజాత శిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపుతుందన్నారు. గర్భిణీలకు, శిశువులకు పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు రోగనిరోధక శక్తి పెంపొందించడంలో అంగన్వాడీలు క్రియాశీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి తమ్మ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ తేజావత్ భాస్కర్, సూపర్‌వైజర్ వెంకటరమణ, అంగన్వాడీ టీచర్లు సావిత్రి,అరుణ, ఏఎన్ఎం మరియమ్మ, ముంతాజ్, హెచ్ ఎం ఇందిరారాణి, వార్డు మెంబర్లు, ఆశాకార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు పాల్గొన్నారు.



## పశుసంత బహిరంగ వేలం

మహబూబాబాద్,మార్చి17,(ప్రభాతవార్త): మహబూబాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన పలు రకాల టెండర్‌లను పిలువడం జరిగిందని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగడి(పశువులసంత)ను బహిరంగ వేలం వేయగా వెల్పుల కుమారస్వామి రూ.15లక్షలు, ఆర్.మధుకర్‌రెడ్డి అత్యధికంగా రూ.19,60,000లక్షల టెండర్ వేసినట్లు తెలిపారు. కాగా చికెన్ వ్యర్థాల సేకరణకు టెండర్ నిర్వహించగా ఇందులో ఇద్దరు టెండరుదారులు పాల్గొని వినాయక ఎంటర్‌ప్రైజెస్ 3,10,000 లక్షలకు, లక్ష్మీనర్సింహప్రసాద్ రూ.3,60,000లక్షలకు అత్యధికంగా టెండర్ కోట్ చేసినట్లు తెలిపారు. కబేళా వేలానికి సింగిల్‌టెండర్ వచ్చినందున అట్టి టెండర్‌ను రద్దుపరుస్తూ ఈ నెల 21న టెండర్ నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగల వారు రి-టెండర్‌లో పాల్గొనాలని తెలిపారు.

## బొడ్రాయి భూలక్ష్మి ప్రతాప్టాపనలో ప్రత్యేక పూజలు



భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 17: విశ్వనాథకాలనీలో బొడ్రాయి భూలక్ష్మి ప్రతాష్టాపనకు ఎ ఎమ్మెల్యే వొడితల సతీశ బాబు, జడ్పిచైర్మన్ మారెపల్లి సధీర్ కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్టలో అర్చకుల వేద మంత్రాలతో హోమాలతో ఎమ్మెల్యే జడ్పిటిసి గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టతో గ్రామంలో నిత్య పూజలు జరుగుతాయని ప్రజలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో తుల తూగురారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవి, ఎంపిడివో ఎల్.భాస్కర్, గ్రామ సర్పంచ్ మల్లెపు అనిత రమేశ్, ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మశెట్టి కొమురయ్య, ఎంపిటిసి గద్ద రాజమణి, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశానికి హాజరుకావాలి

నడికూడ,(ప్రభాతవార్త): నడికూడ మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో తల్లిదండ్రుల సమావేశం నేడు జరగనున్న ందున ప్రధానోపాధ్యాయులు పట్టాభి ఆధ్వర్యంలో గురువారం గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటింటికి తిరిగి సమావేశానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సయ్య, రాజ్‌మహ్మద్, తిరుపతయ్య, శివచేతన్ పాల్గొన్నారు.

## వంగర ఎస్సైగా నీలోజు వెంకటేశ్వర్లు



భీమదేవరపల్లి ప్రభాతవార్త మార్చి 17: మాజీ ప్రధాని పివి నరసింహారావు స్వగ్రామంలోని వంగర పోలీస్ స్టేషన్‌కు నీలోజు వెంకటేశ్వర్లు ఎస్సైగా నియమితులు అయ్యారు. కమీషనరేట్ పరిధిలోని పలు స్టేషన్లో విధులు నిర్వహించిన వెంకటేశ్వర్లు కాజీపేట ఎసిపి అటాచ్ నుండి సాధారణ బదిలీలో వంగరకు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. వంగర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్సై మౌనికా రెడ్డి అనారోగ్య రీత్యా సెలవులో వెళ్లగా నూతన ఎస్సైని కమీషనర్ బదిలీ చేశారు.

## పలు శుభకార్యక్రమాలకు హాజరైన జెంఎస్ఆర్



ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 17: మండల కేంద్రంలోని పలు శుభకార్యక్రమాలకు శుక్రవారం బిజెపి నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ఓ వేడులకల మందిరంలో జరిగిన జంపాల కుమార్ కుమార్తె పావని వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, కోరె కార్తీక్, పున్నం చందర్, సురేందర్, చంద్రు, రజినీకాంత్, మహేశ్, శివ మండల బిజెపి నాయకులు సన్నిహితులు మంధువులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షున్ని వెంటనే విడుదల చేయాలి



కమలాపూర్ ప్రభాతవార్త మార్చి 17: రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో గ్రూఫ్ వన్ ఏఈ పేపర్ లీకేజీ అయినందుకు టిఎస్పీ పిఎస్ కార్యాలయం ముందు నిరసన చేసిన బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు భాను ప్రకాశ్‌ను భేషరతుగా విడుదల చేయాలని బిజెవైం కమలాపూర్ మండల అధ్యక్షుడు పుప్పారి రాంబాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించినందుకు అక్రమ అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. ప్రశ్నించే గొంతుకలను అనగదొక్కాలని చూస్తే రాష్ట్ర ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదని అన్నారు. 36లక్షల నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుని ప్రశ్నా పత్రాలను లీకేజ్ చేసి అమ్ముకోవడం సిగ్గు చేటని, అలాంటి వారిని వదిలి పెట్టి న్యాయం కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రశ్న పత్రాల లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి అసలు దోషులను శిక్షించాలని లేకుంటే ప్రభుత్వంకు పతనం తప్పదని హెచ్చరించారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సమతూల్య ఆహారం తీసుకోవాలి



మరిపెడ,మార్చి17,(ప్రభాతవార్త): అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని ఉల్లెపల్లి సూపర్‌వైజర్ పద్మ అన్నారు. శుక్రవారం మండలంలోని వీరారం, ఉల్లెపల్లి గ్రామాలలో మానుకోట మహిళ శిశుమాసోత్సవాలు, అంతర్జాతీయ చిరుదాన్యాల సంవత్సరం-2023 ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సీమంతాలు,చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. పౌష్టికాహారంతోనే చిన్నారులు ,గర్భిణీలు సంపూర్ణంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ కిషన్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను నిలిపివేయాలి



మరిపెడ,మార్చి17,(ప్రభాతవార్త): బీఎస్పి నాయకులపై బీఆర్ఎస్ ప్రభుత్వం చేయిస్తున్న అక్రమ అరెస్టులను తక్షణమే నిలిపివేయాలని బిఎస్‌పి మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి ఐనాల పరుశురాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం టిఎస్‌పిఎస్‌సి ద్వారా నిర్వహించిన పరీక్షలను రద్దుచేయాలని కోరుతూ నిరసన చేపట్టిన బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌ను అరెస్ట్‌చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రతిపక్ష నాయకులు కోరడం తప్పా అని ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్ నైతికబాధ్యత వహించి ఉద్యోగం నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. తిరిగి అన్ని పరిక్షలను పారదర్శకంగా నిర్వహించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణమూర్తి, ప్రవీణ్‌కుమార్, బాసునాయక్, కిషన్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 59జీవో స్థలాల రిజిస్ట్రేషన్‌ను వేగవంతం చేయాలి



మహబూబాబాద్,మార్చి17,(ప్రభాతవార్త): 59జీవో స్థలాల రిజిస్ట్రేషన్‌లను వేగవంతంగా చేయించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో 59 జి.ఓ ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్‌లను వేగవంతం చేయించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులతో కలెక్టర్ సమీక్షించారు. 59జీవో రిజిస్ట్రేషన్‌లలో ఎటువంటి అపోహలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. స్థలాల రిజిస్ట్రేషన్‌లపై ప్రజాప్రతినిధులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ వేగవంతంగా రిజిస్ట్రేషన్‌లు జరిపేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈ సమీక్షసమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తాహాశీల్దారు నాగభవాని, వివిధ వార్డుల కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

# దైవభక్తి పెరిగితే పాపాలు తగ్గుతాయి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

*తొర్రూరు రూరల్, మార్చి17, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరిలో దైవభక్తి పెరిగినప్పుడే భూమి మీద పాపాలు తగ్గుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణఅభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని సోమారం గ్రామంలో శివాలయ పున:నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. గతంలో దూపదీప నైవేద్యాలకు కూడా నోచుకొని దేవాలయాల జీర్ణోద్ధరణ, పునరుద్దరణ కూడా జరిగిందన్నారు. ఆద్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా దేవాలయాలు తయారవుతు న్నాయన్నారు. సోమారం గ్రామంలో శివాలయ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారం తల్లిబిడ్డలకు శ్రేయస్కరం

*నెల్లికుదురు, మార్చి 17, ప్రభాతవార్త*





ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వార అందించే ఆహారం ఎన్నో పోషకాలు కలిగిన పౌష్టిక ఆహారం అని సూఫర్‌వైజర్ విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని కాచికల్, రామన్నగూడెంలలో మహిళా,శిశు మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషకాలు కలిగిన చిరుదాన్యాల వివరాలు, ఉపయోగం గురించి వివరించారు. అనంతరం అక్షరాభ్యాసంతోపాటు అన్నప్రాస వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూ పరాణి, పద్మ, అలివేలు,తార, వినోద, అంగన్‌వాడీ అయా సారమ్మ, గర్భినీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

### నర్సింహులపేటలో......

నర్సింహులపేట : గర్బినీలు, బాలింతలకు మెను ప్రకారం పోషక ఆహారం అందించాలని మండలంలోని బక్కతండ సర్పంచ్ మంక్తి అన్నారు. శుక్రవారం మానుకోట శిశుమాస పోషక మహోత్సవ కార్యక్రమంలో బాగంగా చిరుదాన్యాల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*నెల్లికుదురు, మార్చి 17, ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రబెల్లిగూడెం ఎంపిటీసి, ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్ తల్లి బత్తిని రామతార మృతిచెంది సంవత్సర కాలం ఐనందున ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని స్వగ్రామం మండలంలోని రామంజపురంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హాజరై చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి నవీన్‌రావు, అర్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ బాలాజీ, వెస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, సర్పంచ్‌లు బొమ్మెర అశోక్,కొమ్ము అనీల్,బిక్కు నాయక్ నాయకులు మంద అశోక్, లింగమూర్తి, ఎడ్ల మహేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

*చింతలమానేపల్లి,ప్రభాతవార్త :*

చింతలమానేపల్లి మండల బాబాసాగర్ గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్న ముందస్తు సమాచారంతో జిల్లా బాలల సంరక్షణాఇకారి బూర్ల మహేష్ ఆధ్వర్యంలో వివాహాన్ని అడ్డుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేస్తే కలిగే అనార్థాల పట్ల వివరించారు. అనంతరం తల్లి దండ్రుల వద్ద నుండి వయస్సు నిండనిదే వివాహం చేయమని లఖిత పూర్వకంగా రాయించుకున్నారు. బాల్య వివాహాలు చేస్తే చట్టరిత్యా చర్యలు తీకుంటామని అధికారులు హెచ్చరించారు. బాల్య వివాహం చేయడానికి కారకులైన వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేయనున్నట్లు డీసీపీఓ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహేందర్, ఎస్ఐ విజయ్ కుమార్, చైల్డ్ లైన్ ఇంచార్జి ప్రవీణ్, పంచాయతీ సెక్రటరి గాండ్ల శంకర్ అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*కాగజ్‌నగర్‌రూరల్, ప్రభాతవార్త :*




కాగజ్‌నగర్ మండలంలోని ఈజ్‌గాం నజ్రూల్‌నగర్ విలేజ్ నెం.5 జడ్పీఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ఎస్ఐ శ్రీనివాస్‌తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగింపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో షీటీం కానిస్టేబుల్‌లు సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు వీఓఏల టోకెన్ సమ్మె విజయవంతం

*వాంకిడి,ప్రభాతవార్త :*

వాంకిడి మండలంలోని ఐకేపి వీఓఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త మూడు రోజుల టోకెన్ సమ్మె రెండో రోజు విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ. 10 లక్షల భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై చేపట్టిన దీక్షలో మొత్తం సిబ్బంది హాజరైన నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీఓఏల మండల అధ్యక్షురాలు వి.స్వామి, మండలంలోని వీఓఏలు రవిదాస్, సంతోష్, చంద్రకాంత్,పద్మ,శారద, బొజ్జురావు, తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 22లోగా ధరఖాస్తు చేసుకొండి : కమీషనర్ కుమార్

*తొర్రూరు రూరల్, మార్చి17, ప్రభాతవార్త*



ఘనవ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుండి ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛంద అవార్డులకు ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ సింగారపు కుమార్ తెలిపారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ.. వ్యక్తిగత స్వయం సహాయక, చిన్నతరహా సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్‌ట్యాంకుల శుభ్రత, వ్యర్థాల శుద్దీకరణ, చెత్తతో కళాకృతుల తయారి, తడ్డిచెత్త ద్వారా ఎరువులు తయారుచేయాలని తదితర విభాగల కింద కృషిచేస్తున్న మహిళలు ఈ అవార్డులకు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు ఈ నెల 22తేదీ లోపు పురపాలకసంఘం కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించాలని, ఎంపికైన వారికి జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున అవార్డులు అందజేయబడుతాయని తెలిపారు. పూర్తిసమాచారం కొరకు వార్డ్ అధికారి కిరణ్‌కుమార్ సెల్.నెం: 8186824749 ను సంప్రదించాలని తెలిపారు.

## ఆయిల్‌ఫాం సాగుతో అధిక దిగుబడులు

*నర్సింహులపేట, మార్చి 17, ప్రభాతవార్త*

ఆయిల్‌ఫాం సాగుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని స్థానిక ఎంఏఓ రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కిరాల శివారులో రైతులు సాగుచేస్తున్న ఫామాయిల్ తోటలను పరిశీలించిన అనంతరం రైతులకు పంట సాగు విధానాలు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలను క్షుణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు లచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, వెంకట్‌రెడ్డి,ఏఈఓ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదుగాలి -జిలుకర యాలాద్రీ

*నెల్లికుదురు (ఇనుగుర్తి), మార్చి 17, ప్రభాతవార్త*

నేటి పోటి ప్రపంచంలో కేవలం ప్రభుత్వ ఉద్యోగాలకై ఎదిరిచూడకుండా



యువత స్వశక్తితో ఎదుగాలని మాజీ తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రీ యువకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన చెడుపాక రఘు,శ్రీలత దంపతులు స్వయంగా ఏర్పాటు చేసుకున్న విహాన్ మెడికల్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్‌ఎంపి డాక్టర్ ఎండి షాబుద్దీన్, మార్ధ హరికృష్ణ, నకరకంటి శ్రీను, మాంకాల గణేష్, చెడుపాక వెంకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ఎస్సైకి స్వర్ణోత్సవ మెడల్ అందజేత

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

ఉట్నూర్ మండల ఎస్సై భరత్ సుమన్‌కు స్వతంత్ర భారత స్వర్ణోత్సవ మెడల్‌ను ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి అందజేశారు. శుక్రవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి స్వర్ణోత్సవ మెడల్స్‌ను అందించారు. ఇందులో భాగంగా ఉట్నూర్ ఎస్సైను ఎస్పీ అభినందించారు. తనకు స్వర్ణోత్సవ మెడల్ రావడం సంతోషంగా ఉందని భరత్ సుమన్ అన్నారు.

# పోలీస్ కావాలన్న కోరిక తీరకుండానే..!

**స్వప్నలోక్ ప్రమాదంలో మృతి చెందిన ప్రశాంత్**
**ఇంటికన్నె గ్రామంలో విషాదం**




**కేసముద్రం, మార్చి 17, ప్రభాతవార్త**

పోలీసు ఉద్యోగం అతని చిరకాల వాంఛ...అందు కోసం ఎన్నో ప్రయత్నాలు...ఈలోగా ఆర్మీలో చేరేందుకు అవకాశం...ఆ ఉద్యోగంలో చేరేందుకు కొంత ఆలస్యమయ్యే పరిస్థితి ఉండడంతో ఈలోగా ఏదైనా ప్రైవేటు ఉద్యోగం చేయాలని భావించి ఆ పని చేస్తూనే ప్రమాదానికి గురై అర్ధాంతరంగా తనువు చాలించాడు...పోలీసు కావాలన్న కోరిక తీరకుండానే అసువులు బాసాడు. ఇది కేసముద్రం మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన అమ్రాజు ప్రశాంత్ అనే యువకుడి విశాదగాధ...సికింద్రాబాద్‌లోని స్వప్నలోక్ కాంప్లెక్స్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఊపిరాడక మృతి చెందిన వారిలో అమ్రాజ్ ప్రశాంత్ ఒకడు కాగా అతని మరణంతో ఇంటికన్నె గ్రామంలో విశాదం నెలకొంది. ఇంటికన్నె గ్రామానికి చెందిన అమ్రాజు జనార్ధన్,ఉపేంద్ర దంపతులకు ఇద్దరు సంతానం కాగా అందులో ప్రశాంత్ ఒకరు. డిగ్రీ పూర్తి చేసిన ప్రశాంత్ పోలీస్ ఉద్యోగం సంపాదించాలన్న కోరికతో ఆ దిశగా గత కొంత కాలంగా ప్రయత్నిస్తున్నాడు. పోటీ పరీక్షలకు హాజరవుతూ తన అదృష్టాన్ని పరిక్షించుకున్నాడు. ఈ ప్రయత్నంలో ఇటీవలే ఆర్మీ ఉద్యోగంలో చేరేందుకు అర్హత సాధించాడు. ఉద్యోగం కోసం రాసే పోటీ పరీక్షలకు ఇంకా కొంత సమయం ఉండడంతో ఈలోగా ఏదైనా ఉద్యోగం చేయాలనే ఆలోచనతో తన చిన్ననాటి మిత్రుల సహకారంతో స్వప్నలోక్ కాంప్లెక్స్ లోని కంపెనీలో ఉద్యోగంలో చేరాడు. కానీ ఆ యువకుడిని దురదృష్టం వెంటాడింది. అగ్ని ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. తమ కొడుకు పోలీసు ఉద్యోగంతోనే ఇంటికి తిరిగొస్తాడన్న నమ్మకంతో రోజుల వెళ్లదీస్తున్న తల్లిదండ్రులు ప్రశాంత్ మరణవార్త విని కుప్పకూలిపోయారు. ఈ వార్త విన్న ప్రశాంత్ మిత్రులు, బంధువులు కూడా శోకసంద్రంలో

# సిపిఐ పాదయాత్రను జయప్రదం చేయాలి



**గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త**

విభజన హామీలను వెంటనే నెరవేర్చాలన్న డిమాండ్‌తో ఈనెల 25 నుండి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లాకార్యదర్శి బి.విజయసారథి కోరారు. గూడూరులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు, గిరిజన యూనివర్సిటీ సాధన, పోడు రైతులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలనే డిమాండ్ కూడా తమ పాదయాత్రలో ఉందని అన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న విధంగా హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను విక్రయించేందుకు కుట్రలు చేస్తున్నదన్నారు. ఎనిమిదేళ్ల మోడీ పాలనలో ఆకలి చావులు, నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూనే హామీల అమలుకు ప్రభుత్వంపూ ఒత్తి తెచ్చేందుకు పాదయాత్ర చేపట్టామని తెలిపారు. పాదయాత్ర నిర్వహించేది మొత్తం 12 రోజులని అందులో మహబూబాబాద్ జిల్లాలో మూడు రోజుల పాటు పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాదయాత్రో పాల్గొని సంఘీభావం తెలపాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్, దారావత్ అనిల్ పాల్గొన్నారు.

# నిధుల కోసం నిలదీసిన సర్పంచ్‌లు



దీంతో ఎమ్మెల్యే ఆగ్రహంతో ఉన్న సర్పంచ్‌లను శాంతపరచేందుకు నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. ఈ గందరగోళం మధ్య ముందుగా ప్రకటించిన ఎజెండా ప్రకారం శాఖల వారీగా ఎలాంటి సమీక్షలు లేకుండానే ఎమ్మెల్యే సభను ముగించి వెళ్లిపోయారు. ఆద్యంతం ఆసక్తికరంగా కొనసాగిన గూడూరు మండల సభ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముందుగా ప్రకటించిన విధంగా శుక్రవారం సర్వసభ్యసమావేశం నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేసారు. ఉదయం నుండి వర్షం ఉన్న కారణంగా సమావేశ నిర్వహణలో కొంత ఆలస్యం చోటు చేసుకోగా అదేసమయంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ విచ్చేయడంతో సభను ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్ అధ్యక్షతన ప్రారంభించారు. మండల సభలకు అధికారులు సక్రమంగా హాజరు కావడంలేదన్న అభియోగంతో తొలుత శాఖల వారీగా అధికారుల హాజరును గుర్తించారు. ఆ తర్వాత ఎజెండాలోని తొలి అంశం ప్రకారం మండల వ్యవసాయాధికారి రాకేష్ వేదిక వద్దకు చేరుకొని తన నివేదిక చదువుతుండగానే మండలంలో ఎంతమంది రైతులకు రైతుబంధు అందుతున్నదన్నదానిపై ప్రశ్నించిన ఎమ్మెల్యే ఆ అంశంతో పాటు పలు విశయాలను ప్రస్తావనకు తెచ్చారు. సర్పంచ్‌లు సక్రమంగా మండలసభకు హాజరు కాకుండా అభివృద్ధి పనులను అడగడం వేంటని ప్రశ్నించారు. సర్పంచ్‌లు గైర్హాజర్ కావడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేసారు. ఈ క్రమంలో గూడూరు సర్పంచ్ రమేష్‌నాయక్, బొద్దుగొండ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్‌రావులు తమ దైన్య స్థితిని వెళ్లగక్కారు. యేడాది కాలంగా ఎస్ఎఫ్‌సి, ఎఫ్ఎఫ్‌సి నిధులు జమకావడం లేదని, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. దీంతో ఎమ్మెల్యే వారిని సముదాయించే ప్రయత్నం చేసారు. గ్రామంలో పారిశుద్యం, హరితహారం, వీధిలైట్ల నిర్వహణ కష్టంగా మారిందని, సిబ్బంది వేతనాలు ఇవ్వలేకపోతున్నామని, ఏ పనులు చేయకుండా ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని లక్ష్మణ్‌రావు ఉద్వేగంతో ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కింద చేసిన సిసిరోడ్ల పనులు, పంచాయతి భవన నిర్మాణాల పనులకు యేడాది కాలంగా బిల్లులు రాలేదని ఆరోపించారు. దీంతో ఎమ్మెల్యే ఒకవైపు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే సర్పంచ్‌లను బుజ్జగించే ప్రయత్నం చేసారు. మండలంలోని గ్రామపంచాయతీలకు ఎప్పటి నుండి ఏయే నిధులు జమ కావడంలేదో పూర్తి వివరాలతో తనకు నివేదిక ఇస్తే తాను ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానని సర్పంచ్‌లకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదేవిధంగా సిఎంఎస్‌డిఎఫ్ నిధులతో గ్రామాలలో చేపట్టబోయే అభివృద్ధి పనుల వివరాలను కూడా తనకు అందజేసి వెంటనే ఆ పనులు చేపట్టాలని కోరారు. మన ఊరు-మన బడి కింద మంజూరైన పనులు పూర్తి చేయాలని కోరడంతో మళ్లీ సర్పంచ్‌లు తమ నిరసన గళం వినిపించారు. ఈ పథకం కింద కూడా చేసిన పనులకు బిల్లులు వెంటనే ఇవ్వడంలేదని అనడంతో పిఆర్‌ఎఇపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా పూర్తయిన పనులకు వెంటనే ఎంబిలు రికార్డు చేసి పేమెంట్లు జరిగేలా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా మిషన్ భగీరథ పనుల పెండింగ్ విశయంలో కూడా వచ్చిన ఆరోపణలపై ఆశాఖ ఎఇని ప్రశ్నించిన ఎమ్మెల్యే వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కూడా తమ గ్రామాలకు మంజూరైన అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలని కోరారు. ఈ మండలసభలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిఓ చంద్రమోహన్, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## దివ్యాంగ విద్యార్థులకు యువకుడి సాయం



**గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు రాస్తున్న స్థానిక ఇద్దరు దివ్యాంగ విద్యార్థులకు గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన మందుల ప్రవీణ్ తన సాయమందించేందుకు ముందుకొచ్చాడు. పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతానికి చెందిన దివ్యాంగులై అన్నాచెల్లెలు అమీర్‌పాషా, రిజ్వానాలను పరీక్షా కేంద్రానికి వారి తల్లిదండ్రులు ద్విచక్రవాహనంపై తీసుకొస్తున్న విశయం శుక్రవారం 'వార్త'తో పాటు మరికొన్ని పత్రికల్లో ప్రచురితం కావడంతో స్పందించిన ప్రవీణ్ ఆ విద్యార్థులను పరీక్షా కేంద్రానికి తరలించేందుకు ఆటో ఏర్పాటు చేసారు. పరీక్షలు జరిగినన్ని రోజులు తానే ఆటో సమకూర్చి స్వయంగా వెంట ఉండి విద్యార్థులను పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్లి మళ్లీ ఇంట్లో దింపుతానని తెలిపారు. తాను చెప్పిన విధంగానే శుక్రవారం ఆ ఇద్దరు విద్యార్థులను ఆటోలో పరీక్షా కేంద్రానికి తానే స్వయంగా ఆటోలో తీసుకువెళ్లి పరీక్షలు రాయించాడు. ప్రవీణ్ చేస్తున్న ఈ సహాయాన్ని పలువురు అభినందించారు.

## ఇజిఎస్ ఎఫ్‌ఎలకు సిమ్‌ల పంపిణి

**గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త**



జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద గూడూరు మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్నవారికి ప్రభుత్వ పరంగా కేటాయించిన మొబైల్ సిమ్‌కార్డులను ఎంపిపి సుజాతమోతీలాల్, ఎంపిడిఓ రోజారాణిలో పంపిణి చేసారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిమ్ కార్డులను ఎఫ్‌ఎలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ బన్సీలాల్, టిఎలు, ఎఫ్‌ఎలు పాల్గొన్నారు.

## నేడు పిఎసిఎస్ మహాజనసభ

**గూడూరు, మార్చి 17, ప్రభాతవార్త**

గూడూరు పిఎసిఎస్ మహాజనసభ ఈనెల 18న పిఎసిఎస్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు చైర్మన్ చల్ల లింగారెడ్డి తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు జరిగే ఈ మహాజన సభలో సంఘం యొక్క పరిపాలన నివేదిక, 2022-23 ఆర్థిక సంవత్సరపు సంఘం యొక్క ఆర్థిక లావాదేవీల ఆమోదం ఉంటుందని, సంఘ డైరెక్టర్లతో పాటు సభ్యులందరూ సకాలంలో సభకు హాజరు కావాలని ఆయన కోరారు.

## పిడుగుపాటుకు మేకలు మృతి

**గంగారం, మార్చి 17, ప్రభాతవార్త**



పిడుగుపాటుకు నాలుగు మేకలు మృతి చెందిన సంఘటన గంగారం మండలంలోని జంగాలపల్లిలో జరిగింది. యజమాని బైటి ఐలయ్య తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రోజులాగే గ్రామం చుట్టుపక్కల చెలకలలో మేకలను మేపుతుండగా చిన్నచిన్నగా వర్షం కురుస్తు ఒక్కసారిగా భారీ శబ్దంతో పిడుగు పడింది. దీంతో మందలోని నాలుగు మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. యజమాని దూరంగా ఉండడం వల్ల ప్రాణాలతో బయట పడ్డాడు. మృతి చెందిన మేకల విలువ రూ.50వేలు ఉంటుందని తెలిపిన ఐలయ్య ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసాడు.

# కేసీఆర్ పాలనలోనే తండాలకు మహర్ధశ

## మంత్రి దయాకర్‌రావు

**తొర్రూరు రూరల్, మార్చి17, ప్రభాతవార్త**

తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి సకల వసతులు కల్పిస్తూ 10% రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని అమర్‌సింగ్‌తండా, జీకేతండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలను, రేషన్ దుకాణాలను అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, పింకేష్ కుమార్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తండానిద్రలో భాగంగా సీఎం కేసీఆర్ ఆనాడు ఇచ్చినమాటకు కట్టుబడి తండాలను గ్రామపంచాయతీలుగా చేశారన్నారు. అమర్‌సింగ్‌తండాలో రాష్ట్రీయ గ్రామీణ స్వరాజ్ అభియాన్ నిధులతో నూతన గ్రామపంచాయతీభవనం ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం శుభప్రదం అన్నారు. రూ.1కోటితో సీసీరోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అవి 90శాతం పనులు పూర్తి అయ్యాయని, 50లక్షలతో మిషన్ భగీరథ త్రాగునీరు ప్రతి గడపకు అందించడం జరిగిందన్నారు. తొర్రూరు మండలంలో 17పాత జీపిలు, 12కొత్త జీపిలు, 10తండా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పెర్కొన్నారు. కర్రెబిక్యాతండా, సకృతండాలను కలుపుతూ డీసీ తండానుండి డబుల్‌రోడ్డు నిర్మాణంకు రూ.20కోట్లు అంచనా వేయడం జరిగిందని తెలిపారు. వచ్చే వేసవిలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సమ్మర్‌యాక్షన్‌ప్లాన్ చేస్తున్నామని, చెత్త సేకరణ జరుగాలని, పంచాయతీలలో మరింత అభివృద్ధి చేసుకోవాలని అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ హరిప్రసాద్, డిపిఓ దన్‌సింగ్, పిఆర్‌ఈఈ సురేష్, ఆర్డీవో రమేష్‌బాబు, వైస్ ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, సర్పంచ్‌లు సురేష్, అచ్చమ్మ, ఎంపిటిసి సుజాత, ఎంపిడివో కుమార్, తహశీల్దారు నాగేంద్రప్రసాద్, ఎపిఓ గౌస్, ఈఈలు, డిఈలు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లాటరీ పద్ధతిలో 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**భూపాలపల్లి, మార్చి17, ప్రభాతవార్త**



జిల్లాలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు పూర్తి పారదర్శకంగా కేటాయించటం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని భాస్కర్‌గడ్డ వద్ద 544 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించగా ఉగాధి పండుగ సందర్భంగా లబ్ధిదారుల సమక్షంలో డ్రా తీసి కేటాయించటం జరుగుతుందన్నారు. అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా కేటాయింపు చేస్తామని స్పష్టం చేశారు. భూ సర్వేయర్లుగా పనిచేయుటకు ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానించటం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిధిలో భూ సర్వే నిమిత్తం పనిచేసేందుకు ఆసక్తి కలిగిన వారు కలెక్టరేట్ కార్యాలయంలో సూపరెండెంట్ శ్రీనివాస్ 7995005026, 9652608367లో సంప్రదించాలని కోరారు.

# మహిళల డిజిటల్ భాగస్వామ్యాన్ని మెరుగుపరచాలి : కలెక్టర్

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

అన్ని వృత్తులలో మహిళల డిజిటల్ భాగస్వామ్యాన్ని ఎలా మెరుగు పరుచుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సీక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నిర్వహించిన ఇంటర్నేటషనల్ కాన్ఫరెన్స్ విన్(విమెన్ ఇన్‌క్లూజీవ్ నెట్ వర్క్) హన్మకొండలోని ఎన్ఐటి సెమినార్ హాల్స్ లో కాంప్లెక్స్ లో నేషనల్ ఇన్ని ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ విన్ ఉమెన్ ఇన్‌క్లూటీవ్ నెట్‌వర్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ప్రదేశాలలో కొనసాగుతున్న లింగ అంతరం యొక్క సూక్ష్మ విశ్లేషణను కోరారు. వరంగల్ జిల్లాలో అధికారంలో మహిళల ప్రాతినిధ్యం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సైన్సె స్, హ్యూమానిటీస్‌లో మహిళలు అనుకూలమైన భాగస్వామ్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్ ప్రొ. ఎన్‌వీ.రమణారావు, ప్రొ.సుజాత, డా. శాంతతౌటం, డా.శైలజా, డా.కే.మాధవి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియెట్ పరీక్షా కేంద్రం పరిశీలించిన కలెక్టర్

## పీహెచ్‌సి, అంగన్‌వాడీ సెంటర్ తనిఖీ



**వెంకటాపూర్, మార్చి 17, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండల కేంద్రంలోని తాళ్లపాడు క్రాస్ లో ఉన్న ప్రభుత్ వ జూనియర్ కళాశాల ఇంటరీ మ్రడియెట్ పరీక్షా కేం ద్రాన్ని, పీహెచ్‌సి, అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య శు క్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాలేజీలో అన్ని గదుల్లో పరీక్షా రాసే విద్యార్థులను ఆయన పరిశీలించారు. కంట్రోల్ రూంలో ఏరా ్పటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో పిల ్లలకు అందించే పౌష్టికాహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి శుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి డా. శ్రీకాంత్‌ను వివరలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లోపల ఉన్న ల్యాబ్‌ను చెక్ చేసి, స్వయంగా బ్లడ్ టెస్ట్, సిబిపి చేయించుకున్నారు. మందుల నిల్వలను పరిశీలించారు. వైద్య సిబ్బంది ములుగు వెలుగు యాప్‌లో హాజరు నమోదు చేయాలని తెలిపారు. కాగా ఆసుపత్రిలో వైద్యులు ఇస్తున్న సేవల పట్ల కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్, ఎస్ఐ తాజోద్దీన్, డా. శ్రీకాంత్, డా. మహబూబ్ పాషా, డా. అనిత, స్టాఫ్ నర్స్ జ్యోతి, ఫార్మసిస్ట్ సంధ్య, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రీతి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించిన మంత్రి

## ప్రీతి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకుంటాం

## ఆమె మరణాన్ని రాజకీయం చేయవద్దు

## విచారణ నివేదికలను అనుసరించి కఠినచర్యలు

## రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు



**కొడకండ్ల, మార్చి17 ప్రభాతవార్త :**

ప్రీతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సి న బాధ్యత అందరిపైన ఉందని, రాజకీయలు చేయడం సరికాదని, కుటుంబాన్ని ఆదుకోవడం ముఖ్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. శుక్రవారం గిర్నితండాకు మంత్రి దయాకర్‌రావు వెళ్లి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ప్రభుత్వ హామీ మేరకు ఆర్థికసాయంను వారికి అందచేసి వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రీతి కుటుంబాన్ని ఆదుకునేందు కు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆలోచిస్తున్నారని, వారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సహయాంతో పాటు నియోజకవర్గం పరంగా పార్టీ శ్రేణులు కార్యకర్తలు కలిసి ఇచ్చిన హామీ మేరకు ఆర్థికసాయం అందచేసినట్లు మంత్రి తెలిపారు. విచారణ జరుగుతున్న తీరు, వస్తున్న నివేదికల ఆధారంగా త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజల సమక్షంలో మంత్రి మాట్లాడుతూ ప్రీతి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని, బాగా చదువుకుని డాక్టర్‌గా ఎదిగిన బిడ్డ పోవడం తల్లిదండ్రులకు తీరని కడుపుకోత అన్నారు. ప్రీతికి జరిగిన అన్యాయం మరెవరికి జరగకూడదని, విచారణ జరుగుతుందని, నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం అన్నారు. అలాగే ప్రీతి కుటుంబంలోని సభ్యులకు ఉద్యోగపరమైన అవకాశాన్ని కూడా ఆలోచిస్తున్నామని, ప్రీతి కుటుంబానికి అండగా ఉంటాం అని విధాలుగా ఆదుకుంటాం అని తెలిపారు. అనంతరం ప్రీతి తల్లి శారద మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావుకు మా కుటుంబం రుణపడి ఉందని, ప్రీతి ఘటన జరిగిన నాటి నుంచి మాకు అండగా ఉన్నారని, అన్నివిధాలుగా ఆదుకున్నారని, ప్రభుత్వపరంగా, వ్యక్తిగతంగా అన్నివిధాలుగా సాయం అందించారన్నారు. ప్రీతి లేని లోటును ఎవరు తీర్చలేరని, ప్రీతికి జరిగిన అన్యాయం మరెవ్వరికి జరగకూడదని, దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిదులు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లానాయకులు,పాల్గొన్నారు.

# బీజేపీని నడిపిస్తున్నది ఆర్ఎస్ఎస్

## మోదీ శిష్యుడే అదాని

## బీజేపీ కట్టడి కోసమే బీఆర్ఎస్‌తో కలసి

## సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్**

ఈ తొమ్మిది సంవత్సరాల్లో బీజేపీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను సర్వనాశనంచేసిందని మతం పేరుతో ప్రజలను మోసం చేస్తుందని బీజేపీకి వెన్నుముక లేదని దానిని నడిపిస్తున్నది ఆర్ఎస్ఎస్ అని సీపీయం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ముందు జరిగిన జనచైతన్యయాత్ర సభలో ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. బీజేపీని ఎట్టిపరిస్థితుల్లో రాష్ట్రంలో అడుగుపెట్టనీయం అని బీఆర్ఎస్‌తో కలసి ముందుకు సాగుతామని బీజేపీపట్ల కేసీఆర్ ధృడమైనవైఖరి తీసుకున్నాడని బీజేపీని వ్యతిరేఖించడంలో కేసీఆర్ ముందువరుసలో ఉన్నాడని అందుకే బీఆర్ఎస్‌తో కలసి వామపక్షాలు రాష్ట్రంలో, కేంద్రంలో కలసి పోరాడుతామని స్పష్టంచేశారు. దేశంలో ఉన్న అన్ని ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్ పరం చేయడం కోసం ఉగ్రూతలూగుతున్నాడని అందుకు కారణం కూడా లేకపోలేదని తన అలింగ్యశిష్యుడు గౌతమ్‌అదానికి కట్టబెట్టడం కోసం ఈ తతంగం చేస్తున్నాడని ప్రజలు ఏమరమారుగా ఉంటే నష్టపోతామని అందుకే ప్రజలను చైతన్యవంతం చేస్తూ ముందుకు నడిపించడం కోసమే ఈ యాత్రను కొనసాగిస్తున్నామని ఈ యాత్రలో బీజేపీనివ్యతిరేఖించే శక్తులన్ని కలసి వస్తున్నాయని అందులో భాగమే సీపీయంతోపాటు బీఆర్ఎస్, సీపీఐ కలసి ఉన్నాయన్నారు. అదాని చిన్నవ్యాపారి అని మోదీ గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు వందలకోట్లు అదానికి కట్టబెట్టాడని, ఇప్పుడు మోదీ పీఎం అయిన తర్వాత ఇదే అదానికి అన్నిరకాలుగా సహకరించడం వల్ల లక్షలకోట్లు అప్పగించాడని అదాని అవినీతిలో కూరుకపోయాడని మోదీకి అదాని బినామి అని అంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో కలసి బీజేపీని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ జనచైతన్యయాత్ర సభలో సీపీయం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీను అధ్యక్షత వహించిన ఈ సభలో సీపీయం నాయకులు నాగయ్య, రంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, సీఐటియు అధ్యక్షుడు ఆకుల రాజు,ప్రమీల, గునిగంటి రాజన్న పాల్గొన్నారు.

